ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

ఆదివారం 01, సెప్టెంబర్ 2024 16 పేజీలు

# జిల్లా వ్యాప్తంగా వర్షాలు



రెడ్ అలెర్ట్ ప్రకటించిన ప్రభుత్వం

జిల్లాలో మరో రెండు రోజులు వర్షాలు

2 లో..

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త: బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడన ప్రభావంతో వాయుగుండగా మారి జిల్లాలో శుక్రవారం, శనివారాల్లో ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. మరో రెండు



# ఎమ్మెల్యే పల్లానా.. మజాకా..!

రాజేశ్వరరెడ్డిపై పోలీస్ కేసు నమోదు

## చెరువు భూమి కబ్జాపై సర్వత్రా విమర్శలు

2వ పేజీలో...

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త: రాజ్యాంగ బద్ధంగా నడుచు కుంటానని ఎలాంటి అక్రమాలు అవకతవకలకు పాల్పడబోనంటూ శాసనసభ సాక్షిగా ప్రమాణ స్వీకారం చేసిన బిఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వరరెడ్డి చెరువు భూమి కబ్జా కేసులో పోలీస్ స్టేషన్ మెట్లెక్కి అబాసుపాలయ్యారు. హైదరాబాద్ పరిధిలోని మెడ్చల్ జిల్లాలోని వెంకటాపురం నాదర్ చెరువు భూమిని అక్రమించి, అనురాగ్ యూనివర్శిటి మెడికల్ కాలేజ్ ఆయన సతీమణి సూర్యదేవర నీలిమా పేరుతో నిర్మించిన హాస్పిటల్ భవనాలు చెరువు బఫర్‌జోన్‌లో ఉన్నాయని ఇరిగేషన్ అధికారులు నిర్ధారించారు. ఆ మేరకు ఇరిగేషన్ శాఖ అధికారి ఎ.రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వరరెడ్డిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. పల్లా రాజేశ్వరరెడ్డి పట్టభద్రుల నియోజకవర్గం నుంచి ఖమ్మం జిల్లా నుంచి గెలుపొందడంతో జిల్లా వ్యాప్తంగా ఆయన చెరువు భూమిని కబ్జా చేసిన వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. నాదర్ చెరువులోని బఫర్‌జోన్‌లో యూనివర్శిటి భవనాలు నిర్మించడంతో ఇరిగేషన్, జీహెచ్ ఏఎంసి అధికారులు సర్వే జరిపి అనురాగ్ యూనివర్శిటీ మెడికల్ కాలేజ్, హాస్టల్ భవనాలు చెరువుకు చెందిన బఫర్ జోన్ భూమిని కబ్జా చేసి నిర్మించారని హైడ్రాకు ఫిర్యాదు చేశారు. దీంతో చెరువు కబ్జాలో ఉన్న ఆయన భవనాలను కూల్చేందుకు సిద్దపడగా రాజేశ్వరరెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. కోర్టు సైతం నిబంధనలు ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరింది. ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి ఎమ్మెల్సీగా గెలు పొంది చెరువు భూమి కబ్జాకేసులో పోలీస్ కేసు నమోదైన వారెవ్వరూ ఇప్పటి వరకు ఉమ్మడి జిల్లాలో ఎవరు లేరు.

# మధిర మండలంలో భారీ వర్షాలు



2 లో..

- గ్రామాల్లోని ఇళ్లలో నిలిచిన వరదనీరు
- ఇబ్బందులు పడ్డ ప్రజలు
- రహదారుల మధ్య నిలిచిపోయిన రాకపోకలు
- కృష్ణాపురం వద్ద పాలవాగు పొంగడంతో రహదారిపై చిక్కుకున్న ఆర్టీసీ బస్సులు

మధిరరూరల్, ప్రభాతవార్త: మధిర మండలంలో శుక్రవారం రాత్రి నుంచి శనివారం రాత్రి వరకు కుండపోతగా భారీ వర్షాలు కురుస్తూనే ఉన్నాయి. దీంతో గ్రామాల్లో ప్రజాజీవనం స్తంభించి పోయింది. దెందుకూరు, రాయ పట్నం, ఖమ్మంపాడు, సిరిపురం తదితర గ్రామాల్లో ఇళ్లలోకి వరదనీరు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. చిలుకూరు వద్ద కట్టలేరు, వైరా ఏరు పొంగి ప్రవహిస్తుండటంతో ఖమ్మం-కృష్ణాజిల్లాల మధ్య రాకపోకలు నిల్చిపోయాయి. మండల పరిధిలోని కృష్ణాపురం వద్ద పాలవాగు పొంగి ప్రవహిస్తుండటంతో రాకపోకలు నిల్చిపోయాయి. ఖమ్మం నుంచి మధిర వచ్చే బస్సులు సిరిపురం గ్రామసమీపంలో నిలిపివేశారు. దీంతో

# పర్యాటక అభివృద్ధికి అనువైన ప్రదేశం పర్ణశాల



2వ పేజీలో...

## పర్ణశాలలో పర్యాటకం అభివృద్ధికి ప్రభుత్వం ముందుకు రావాలి

## రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధికి ప్రాంతాల ఎంపికకు అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం

## పర్ణశాలలో కాటేజీలు, విశ్రాంతి గదులు లేక భక్తుల అవస్థలు

## పర్ణశాల నుంచి దుమ్ముగూడెం వరకు గోదావరి బోటింగ్‌కు ఆహ్లాదకరమైన వాతావరణం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : పర్యాటక కేంద్రంగా అభివృద్ధికి ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాల ఎంతో అనువైన ప్రదేశం. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం పాలేరు నుంచి పర్ణశాల వరకు పర్యాటక కేంద్రా లుగా అభివృద్ధి చేస్తామని ప్రకటనలకే పరిమితమయ్యారు. కానీ అప్పటి నుంచి పర్ణశాలను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలనే ఊసే పాలకులకు గాని, అధికారులకు కానీ పట్టలేదు. ఇదిలా ఉండగా .. రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్‌రెడ్డి హైద్రాబాద్‌లో పర్యాటక అభివృద్ధి చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి, పలువురు మంత్రులతో తెలంగాణ రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి కొత్త విధానం రూపొందించాలని ఆధ్యాత్మిక, ప్రకృతి ఆరోగ్య విభాగాల్లో పర్యాటకం అభివృద్ధి ఛేయడానికి పాలసీలను తయారు చేయాలని అధి కారులను పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్‌ను ఆదేశించారు. అలాగే పర్యాటకంలో ముందు వరుసలో ఉన్న ఇతర రాష్ట్రాలను ఆదర్శంగా తీసుకుని ఆ రాష్ట్రంలో

# ఎమ్మెల్యే పల్లానా మజాకా....!

మొదటి పేజీ తరువాయి

ఎన్నికల సందర్భంగా జిల్లాలో పల్లా రాజేశ్వరరెడ్డి, ఆయన సతీమణి నీలిమాలు మేము ప్రజాసేవే పరమార్ధంగా పనిచేస్తామని ఎలాంటి అవకతవకలు కబ్జాలు, అక్రమాలకు పాల్పడబోమని ఇచ్చిన హామీలు నెమరువేసుకుంటూ జిల్లా వాసులు ఈ వ్యవహారంపై చర్చించుకుంటున్నారు. వివిధ రాజకీయ పక్షాలు, ప్రజా సంఘాలు అన్ని వర్గాల్లోనూ కబ్జా వ్యవహారం పెద్ద ఎత్తున జిల్లాలో ఎక్కడ చూసినా చర్చ సాగుతోంది. మధ్య తరగతి కుటుంబానికి చెందిన పల్లా రాజేశ్వరరెడ్డి మొదట వామపక్ష విద్యార్థి సంఘంలో పనిచేసి, అటు తరువాత బిఆర్ఎస్ పార్టీలో చేరి కేసీఆర్‌కు ప్రధాన అనుచరుడిగా మారారు. దీంతో ఆయనకు అనతికాలంలోనే రైతు సమన్వయ సమితి రాష్ట్ర అధ్యక్షులుగా నియమించారు. అతి తక్కువ సమయంలోనే హైద్రాబాద్, సూర్యపేటలలో ఇంజనీరింగ్ కాలేజ్‌లను స్థాపించి ప్రస్తుతం మెడికల్ కాలేజ్ భవన నిర్మాణ పనుల్లో నిమగ్నమయ్యారు. రాజకీయాల్లో అనతికాలంలోనే ఆర్థికంగా నిలదొక్కుకున్న నేతగా పేరు తెచ్చుకున్నారు. ఈ నేపథ్యంలో సమాజంలో ఆదర్శవంతంగా ఉండాల్సిన పల్లా రాజేశ్వరరెడ్డి బాధ్యతలను విస్మరించి చెరువు భూమి కబ్జా చేయడం ఏమిటని జిల్లాలోని వివిధ ప్రజా సంఘాలు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నాయి. కబ్జా చేసిన చెరువు భూమిని ఆయన చెర నుంచి విడిపించి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ప్రజానీకం కోరుతోంది.

# పర్యాటక అభివృద్ధికి అనువైన ప్రదేశం "పర్ణశాల"

మొదటి పేజీ తరువాయి

విధానాలను తెలుసుకుని వాటిలో మెరుగైన విధానాలను తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధికి అనుసరించాలని వారికి సీఎం సూచించారు. భద్రాద్రికొత్తగూడెం జిల్లాలోని భద్రాచలంలో ఉన్న శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయానికి అనుసంధానంగా ఉన్న దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడానికి



ఎంతో అనువైన ప్రదేశం మంత్రులు, పర్యాటక అధికారులు ఎంతో చారిత్రక ప్రదేశమైన పర్ణశాలను గుర్తించి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తే పర్ణశాల పుణ్యక్షేత్రానికి భక్తులు పెరగడమే కాకుండా ఈ ప్రాంత వాసులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి.



**-పర్ణశాలలో చారిత్రాత్మక ప్రదేశాలు**

ప్రముఖ పుణ్యక్షేత్రంం పర్ణశాలలో ఎంతో చారిత్రాత్మక ప్రదేశాలు మిండుగా ఉన్నాయి. పురాణ గాథల్లో చెప్పిటన్లు సీతారాముల వనవాస సమయంలో చివరి 3 సంవత్సరాలు పర్ణశాలలనే గడిపినట్లు పురాణ గాథలు చెపుతున్నాయి. పవిత్ర గోదావరి నది తీరం, సీతారామచంద్రస్వామి వారి దేవాలయం, పంచవటి కుటీరం, సీతమ్మవారి నారచీరల ప్రదేశం, సీతవాగు, లక్ష్మణగుట్ట, సూర్పనక చెట్టు ప్రదేశం, నారచీరల వద్ద వామనగుంటలు, శ్రీరాముని రాతి సింహాసనం తదితర చారిత్రాత్మక ఆనవాళ్ళు ఎన్నో భక్తులకు దర్శనమిస్తుంటాయి. 365 రోజులు నీళ్ళు పారే సీతవాగు భక్తులకు కనువిందు చేస్తుంది. సీతమవాగు వద్ద సీతమ్మవారి పసుపుకు, కుంకుమ రాళ్ళు ఈ వాగులో ప్రత్యేకత. ఇలా ఎన్నో చారిత్రాత్మక ఆనవాళ్ళు ఉన్న ఈ ప్రదేశంలో పర్యాటక అభివృద్ధి సంస్థ నిధులు వెచ్చించి భక్తులకు సౌకర్యాలు కల్పించినట్లైతే ఈ ప్రాంత అభివృద్ధితో పాటు ప్రభుత్వానికి కూడా భారీగా ఆదాయం రానుంది.

**-పర్ణశాలలో పర్యాటక అభివృద్ధికి చేయాల్సిన పనులు**





పర్ణశాల పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తుల కోసం ప్రభుత్వం ఎటువంటి సౌకర్యాలు కల్పించకపోవడంతో భక్తులు నానా అవస్థలు పడుతున్నారు. ఎంతో సుదూర ప్రాంతాల నుంచి భద్రాచలం వచ్చి అనంతరం పర్ణశాల సందర్శనానికి వచ్చే భక్తులు విశ్రాంతి తీసుకోవడానికి కానీ, ఈ ప్రాంతంలో ఉండి ఇక్కడ వాతావరణాన్ని చారిత్రాత్మక ప్రదేశాలను చూసి ఒక పూట గడిపేందుకు కాటేజీల సౌకర్యం లేకపోవడంతో నిరాకరిస్తున్నాను. తక్షణమే భక్తులు, పర్యాటకుల కోసం కాటేజీ నిర్మించాలి. అలాగే పర్ణశాల దేవాలయం పక్కనే ఆనుకుని ఉన్న గోదావరి నదిలో పర్ణశాల నుంచి దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న గోదావరి ఆనకట్ట వరకు బోటింగ్ నిర్వహించినట్లు అయితే భక్తులకు, పర్యాటకుకు ఎంతో ఆహ్లాదాన్ని ఇస్తుంది. దర్శన సమయాలు ముగిసిన తరువాత అత్యధిక మంది భక్తులు పర్ణశాల వచ్చి ఇక్కడ ఉండడానికి ఎటువటి సౌకర్యాలు లేక నిరాశ చెంది తిరిగి భద్రాచలం వెళ్ళిపోతున్నారు. ఏది ఏమైనా రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ, ప్రభుత్వం పర్నణశాల కేంద్రాన్ని దృష్టిలో ఉంచుకుని పర్యటక కేంద్రగా చేసినట్లు అయితే రాష్ట్ర అభవృద్ధికి ఎంతో దోహదపడుతుంది. ఒకగొప్ప పర్యాటక





# విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ప్రణాళికలను డాక్యుమెంటేషన్ రూపంలో అందజేయాలి

## - ఐటీడీఏ పీవో రాహుల్ ఆదేశం

*భద్రాచలం, ఆగస్టు 31 - ప్రభాతవార్త:*

గిరిజన సంక్షేమశాఖ ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలు, జీపీ పాఠశాలల విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి తీసుకోవాల్సిన ప్రణాళికలను అంశాల వారీగా డాక్యుమెంటేషన్ రూపంలో తమ రిపోర్టును సెప్టెంబర్ 3వ తేదీలోగా ఐటీడీఏ భద్రాచలంకు షీల్డ్ కవర్ రూపంలో అందజేయాలని ఐటీడీఏ పీవో రాహుల్ తెలిపారు. ఉపాధ్యాయులు డాక్యుమెంటేషన్‌కు తీసుకోవాల్సిన అంశాలు ప్రాతమిక స్థాయిలో గణితంలో కూడికలు, తీసివేతలు, గుణకారాలు, భాగాహారాలు వివల్ప పద్దతిలో ఎలా నేర్పించాలి, ప్రాతమిక స్థాయిలో ఐదవ తరగతి విద్యార్థి ఇంగ్లీష్‌ను తడబాటు లేకుండా చదవాలంటే ముందు నుంచే ఎలాంటి ప్రణాళిక తయారు చేయాలి, విద్యార్థులు హెచ్ఆర్ ఇంటర్వ్యూలో టెల్ మీ అబౌట్ యువర్ స్వాట్ అనాలసిస్ తదితర అంశాలను పొందుపర్చాలన్నారు. ప్రభుత్వ గిరిజ సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో, ప్రాథమిక పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులందరూ విధిగా ఈ అంశాల్లో ఒకటి లేదా అంతకన్నా ఎక్కువ అంశాల మీద డాక్యుమెంటేషన్ రూపంలో తప్పనిసరిగా రిపోర్టు తయారు చేసి పంపించాలని ఆదేశించారు. ఎంపికైన ఉపాధ్యాయులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను నగదు రూపంలో ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా అందించడం జరుగుతుందని అన్నారు.

# జిల్లా వ్యాప్తంగా వర్షాలు

మొదటి పేజీ తరువాయి

బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడన ప్రభావంతో వాయుగుండగా మారి జిల్లాలో శుక్రవారం, శనివారాల్లో ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి.మరో రెండు మూడు రోజులు కూడా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తుయాని వాతవారణ శాఖ హెచ్చరించడంతో ఉమ్మడి జిల్లాను రెడ్ అలెర్ట్‌గా ప్రకటించారు. ఉమ్మడి జిల్లా కలెక్టర్లు ప్రభుత్వ యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. రెండు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు జిల్లా తడిసి ముద్దయింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కిన్నెరసాని రిజర్వాయర్ నిండిపోవడంతో మూడు గేట్లు ఎత్తి 6వేల క్యూసెక్కుల నీటిని అధికారులు కిందకు వదులుతున్నారు. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల చెరువులు,వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. ఈ వర్షం వల్ల ప్రజా జీవనానికి ఎలాంటి ఆటంకం కలగలేదు. ప్రధానంగా సాగులో ఉన్న పత్తి, వరి, మొక్కజొన్న, మిరప. తదితర పంటలకు ఇప్పటి వరకు ఎలాంటి నష్టం వాటిల్లలేదు.మరికొన్ని రోజులు ఇలాగే కొనసాగితే పంట పొలాల్లో నీరు నిండి పంటలు దెబ్బతినే ప్రభావం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు.పెసర కాయలు ఎండి పూత దశలో ఉన్నాయి. ఈ వర్షం ఇలాగే కొనసాగితే పంట నష్టం జరిగే ప్రమాదం ఉందని రైతులు ఆందోళనవ్యక్తం చేస్తున్నారు. శనివారం జిల్లా కేంద్రమైన ఖమ్మంలో 188 మిల్లి మీటర్ల వర్షపాతం నమోదైంది. ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల వ్యవసాయ పనులకు ఆటంకం ఏర్పడుతున్నాయి.

# మధిర మండలంలో కుండపోతగా భారీ వర్షాలు

మొదటి పేజీ తరువాయి



మధిర మండలంలో శుక్రవారం రాత్రి నుంచి శనివారం రాత్రి వరకు కుండపోతగా భారీ వర్షాలు కురుస్తూనే ఉన్నాయి. దీంతో గ్రామాల్లో ప్రజాజీవనం స్తంభించిపోయింది. దెందుకూరు, రాయపట్నం, ఖమ్మంపాడు, సిరిపురం తదితర గ్రామాల్లో ఇళ్లలోకి వరదనీరు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. చిలుకూరు వద్ద కట్టలేరు, వైరా ఏరు పొంగి ప్రవహిస్తుండటంతో ఖమ్మం-కృష్ణాజిల్లాల మధ్య రాకపోకలు నిల్చిపోయాయి. మండల పరిధిలోని కృష్ణాపురం వద్ద పాలవాగు పొంగి ప్రవహిస్తుండటంతో రాకపోకలు నిల్చిపోయాయి. ఖమ్మం నుంచి మధిర వచ్చే బస్సులు సిరిపురం గ్రామసమీపంలో నిలిపివేశారు. దీంతో ప్రయాణీకులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. స్పందించిన అధికారులు



బస్సులోని ప్రయాణీకులను సిరిపురం గ్రామానికి తరలించారు. కృష్ణాపురం వద్ద పాలవాగు పొంగి ప్రవహిస్తుండటంతో మధిర సీఐ డి.మధు, తహసీల్దార్ రాళ్లబండి రాంబాబు తదితరులు పరిస్థితిని సమీక్షించారు. అదేవిధంగా మడుపల్లి-అల్లీనగరం వద్ద వరదనీరు రహదారిపైకి చేరుకోవడంతో అధికారులు రాకపోకలు బంద్ చేశారు. మధిర-నందిగామ ప్రధాన రహదారిలో రాయపట్నం గ్రామసమీపంలో వరదనీరు ప్రవహిస్తుండటంతో రాకపోకలు నిల్చిపోయాయి. మధిర మునిసిపాలిటీ పరిధిలోని ఇల్లెందులపాడు గ్రామం వద్ద వరదనీరు భారీగా చేరుకోవడంతో మధిర సబ్‌రిజిస్ట్రార్, ఫారెస్ట్ కార్యాలయాలు కొంతమేర మునిగాయి.



# దమ్మపేటలో భారీ వర్షం

స్తంభించిన జనజీవనం

చెరువులను తలపిస్తున్న రోడ్లు





**దమ్మపేట, ఆగస్టు 31 ప్రభాతవార్త:** బంగాళఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో మండల కేంద్రం దమ్మపేటతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో శనివారం తెల్లవారుజామునుండి ఎతడెరిపి లేకుండా భారీ వర్షం పడింది. వర్షం ఆగకుండా కుండపోతగా కురుస్తుండటంతో జనజీవనం స్తంభించి పోయింది. ఈ క్రమంలో ఎక్కడివారు అక్కడే గృహాలకే పరిమిత మయ్యారు. వరణుడు దంచికొడటంతో వాగులు వంకలు పొంగిపొర్లాయి. అదే విధంగా పలుచోట్ల రహదారుల జలమయం కాగా డ్రైనేజీలు పొంగి పొర్లి లోతట్టు ప్రాంతాలు జలదిగ్భంధంలో చిక్కుకున్నాయి. మండలంలోని పట్వారిగూడెం, అంకంపాలెం ప్రాంతంలో ప్రధాన రహదారిపై నుండి వరద నీరు ప్రవహించడంతో వాహన రాకపోకలకు ఇబ్బందులు నెలకొన్నాయి. దమ్మపేటలో కూడా అల్పపీడనం వాయుగుండంగా మారడంతో ఇంకా మరో మూడు రోజులు వర్షం పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలపడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. రైతులు ఇప్పటికే దుక్కులు దున్ని శనగ తదితర విత్తనాలు జల్లేందుకు కొంతమంది సిద్ధంగా ఉండగా కొంతమది విత్తనాలు జల్లడం జరిగింది. భారీ వర్షాలు పడే అవకాశం ఉందని అధికారులు తెలపడంతో రైతాంగం ఆవేదన చెందుతున్నారు.




## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: తహశీల్దార్

**అశ్వారావుపేట అర్బన్, ఆగస్టు 31 ప్రభాతవార్త:** రాబోయే 48గంటలు భారీ వర్షసూచన ఉన్న నేపథ్యంలో అశ్వారావుపేట మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ కృష్ణప్రసాద్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. అల్పపీడన ప్రభావంతో శనివారం నుండి భారీ వర్షం పడుతుండగా వాతావరణ శాఖ మరో రెండు రోజులు భారీగా వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపిన దృష్ట్యా ప్రజలు జాగరూపులై ఉండాలన్నారు. అత్యవసర పరిస్థితులలో తప్ప ప్రయాణాలు చేయరాదని, పొలం పనులకు వెళ్ళే రైతులు జాగ్రత్తలు పాటించాలని, ప్రజలకు ఏమైనా ఇబ్బందులు ఉంటే రెవెన్యూ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

# సమాజాన్ని తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుని పాత్ర కీలకం

-ఎంఇఓ కీసరి లక్ష్మి

**అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 31 ప్రభాతవార్త:** సమాజాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుని పాత్ర ఎంతో కీలకమని మండల విద్యాశాఖ అధికారిని కీసరి లక్ష్మి పేర్కొన్నారు. అశ్వారావుపేట కాంప్లెక్స్ సమావేశం స్థానిక ప్రాథమిక పాఠశాలలో శనివారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంఇఓ లక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు ఉన్నత ప్రమాణాలతో పనిచేయాలని అప్పుడే విద్యార్థులు క్రమ శిక్షణ గల పౌరులుగా తయారౌతారని అన్నారు. ప్రతీ రోజు విద్యార్థులకు ఫేషియల్ ద్వారా హాజరు నమోదు చేసి వెంటనే మధ్యాహ్నభోజన హాజరును కూడా యాప్‌లో నమోదుచేయాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను ఏర్పాటరచి బ్యాంకు ఖాతాలు ప్రారంభించాలని అన్నారు. అనంతరం ఇటీవల బదిలీ, పదోన్నతి కాబడి ఇతర కాంప్లెక్స్‌లకు వెళ్ళిన ఉపాధ్యాయులను సత్కరించారు. అదే విధంగా ఎంఇఓను కూడా శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నర్సింహారావు, రాంప్రసాద్, సిఆర్పి ప్రభాకరాచార్యులు తదితరులు పాల్గొన్నారు.





## గోవింద్రాల పాఠశాలను సందర్శించిన జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి

మధ్యాహ్న భోజనం తనిఖీ

రికార్డులు, రిజిస్టర్లు పర్యవేక్షణ





**కామేపల్లి, ఆగష్టు 31, ప్రభాతవార్త:** కామేపల్లి మండలం గోవింద్రాల ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి కేశవపట్నం రవికుమార్‌శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా బేస్లైన్ పరీక్ష రిపోర్ట్, పాఠశాల రికార్డులను పరిశీలించారు. 10వ,తరగతి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాల సాధనకై పలు సూచనలు చేశారు. మధ్యాహ్న భోజనాన్ని అందుకు వినియోగిస్తున్న పదార్థాల నాణ్యతను కూడా పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. సిబ్బందితో సమావేశం నిర్వహించి టీచింగ్ డైరీలు, అటెండన్స్ మానిటరింగ్‌కు అనుసరిస్తున్న పద్ధతులను అడిగి తెలుసుకున్నారు. నవంబర్ 19న జరగనున్న నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే ప్రాధాన్యతను వివరించి 6,9తరగతుల విద్యార్థులు ఉత్తమ ప్రదర్శనకు అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుల బుగ్గెనేని నర్సింహారావు, సిబ్బంది పాల్గొన్నారు.

# కామేపల్లిలో రోజంతా వర్షం

పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు

జలకళను సంతరించుకున్న చెరువులు

ఎడతెరిపి లేని వర్షంతో సామాన్య ప్రజాజీవనం అస్తవ్యస్తం



**కామేపల్లి, ఆగస్టు 31 ప్రభాతవార్త:** కామేపల్లి మండలంలో శనివారం రోజంతా కుండపోతగా వర్షం కురిసింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి కారణంగా వర్షం ఎడతెరిపి లేకుండా కురిసింది. విరామం లేకుండా కురిసిన వర్షంతో సామాన్య ప్రజాజీవనం అస్తవ్యస్తమైంది. చలితో కూడిన ఈదురుగాలి వీయడంతో వృద్ధులు, పిల్లలు, గర్భిణీలు అవస్థలకు లోనయ్యారు. వర్షానికి మండల వ్యాప్తంగా చెరువులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. జలకళను సంతరింపచేస్తున్నాయి. అదే విధంగా వాగులు, వంకలు పరవళ్ళు తొక్కుతున్నాయి. రైతులు ఖరీఫ్‌లో సాగు చేసిన పంటలకు ఈ వర్షం ఎంతగానో ప్రయోజనం కలగనుంది. అయితే గత 2రోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి గ్రామాల్లో అంతర్గత రహదారులు బురదమయం అయ్యి చిత్తడి చిత్తడిగా మారాయి. దీంతో నడకే నాట్యంగా మారింది. పారిశుధ్యం లోపించింది. దోమల బెడదతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సీజనల్ వ్యాధులు కూడా ప్రబలే అవకాశం ఉంది. వరుణ దేవుడు కరుణించి ప్రస్తుత పరిస్థితులలో వర్షాలు తగ్గించి సాగు చేస్తున్న పంటలకు నష్టం వాటిల్లకుండా కరుణించాలని రైతులు వేడుకుంటున్నారు. ఒక వైపు వైరల్ జ్వరాలు మండలంలో విజృంభిస్తుండగా మరోవైపు 2రోజులుగా విరామం లేకుండా కురుస్తున్న వర్షాలకు సీజనల్ వ్యాధులు ప్రబల తుండటంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు.

## భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

తహశీల్దార్ సుధాకర్



**కామేపల్లి, ఆగస్టు 31 ప్రభాతవార్త:** కామేపల్లి మండలంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ సీహెచ్ సుధాకర్ శనివారం కోరారు. ప్రజలు అత్యవసరం ఉంటేనే ఇంటి నుంచి బయటకు రావాలని సూచించారు. పొంగిపొర్లుతున్న వాగులను ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ దాటే ప్రయత్నం చేయొద్దని చెప్పారు. తడిసిన విద్యుత్ పరికరాలను ప్రజలు ముట్టుకోవద్దని అన్నారు. కాగా భారీ వర్షానికి మండలంలోవాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. మత్స్య కార్మికులు చేపల వేటకు వెళ్లవద్దని కోరారు.

# మాజీ మంత్రి ఈటెలను కలిసిన బట్టు నాగేశ్వరరావు

**కామేపల్లి, ఆగస్టు 31 ప్రభాతవార్త:** మాజీ మంత్రి, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటెల రాజేందర్‌ను బీజేపీ రాష్ట్ర నాయకులు, మేడ్చల్ నియోజకవర్గం ఇన్‌చార్జీ బట్టు నాగేశ్వరరావు శనివారం కలిశారు. పార్టీ సభ్యత్వ నమోదులో భాగంగా నిర్వహించిన సమావేశంలో కలిశారు. తెలంగాణ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు డాక్టర్ కళ్యాణ్‌నాయక్ సూచనల మేరకు గిరిజన మోర్చా తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడ్చల్ నియోజకవర్గం ఇన్‌చార్జీ భట్టు నాగేశ్వరరావు, మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షులు సుధాకర్ నాయక్, రూరల్ జిల్లా టీమ్ మెంబర్స్ సభ్యత్వ నమోదులో పాల్గొని వారి సూచన సలహాల మేరకు సభ్యత్వ నమోదు విజయవంతంగా కొనసాగిస్తూ పార్టీని బలోపేతం చేసే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అదే విధంగా భట్టు నాగేశ్వరరావు బిజెపి పార్టీ పెద్దలను, కేంద్ర మంత్రులను కూడా కలిశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు ప్రేమేందర్‌రెడ్డి, కాశం వెంకటేశం, ప్రదీప్‌రావు, బంగారు శృతి తదితరులు పాల్గొన్నారు.






## మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను ప్రభుత్వాలు అరికట్టాలి

**-ఐద్వా రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి**

**-ఐద్వా జిల్లా కార్యదర్శి ఎం.జ్యోతి పిలుపు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



రోజురోజుకు మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, దాడులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అరికట్టాలని ఐద్వారా జిల్లా కార్యదర్శి ఎం.జ్యోతి ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. దుమ్ముగూడెం మండలం ములకపాడు గ్రామం వద్ద సీతారామయ్య భవన్‌లో ఆ సంఘం మండల కమిటీ సమావేశం సోయం సుశీల అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా ఐద్వా జిల్లా కార్యదర్శి మందలపు జ్యోతి పాల్గొని మాట్లాడుతూ .. భారతదేశంలో మహిళలు, చిన్నపిల్లలపై అత్యాచారాలు పెరిగిపోతున్నాయని, అత్యాచారాలకు పాల్పడుతున్న దోష/లను ప్రభుత్వాలు కఠినంగా డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రైతులకు ఏ విధంగా అయితే రుణమాఫీలు చేశారో ద్వారా మహిళలు తీసుకున్న అప్పులు కూడా రుణమాఫీ చేయాలని, వడ్డీలేని రుణాలను ఇవ్వాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇంటిస్థలం లేని కుటుంబాలకు ఇంటి స్థలంకేటాయించి ఇండ్లు నిర్మించి విమాలని, వృద్ధాప్య, దివ్యాంగుల పిల్లలకు కొత్తపెన్షన్లను మంజూరు చేయాలని ఆమె డిమాండచ ఏశారు. సెప్టెంబర్ నెలలో కొత్తగూడెంలో జరిగే రాష్ట్ర స్థాయి మహాసభలను విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకురాళ్ళు డీ.సీతామహాలక్ష్మి, ఎన్.లీలావతి, మిడియం జయ, పూనెం కనకదుర్గ, సోయం నాగమణి, కల్లూరి దేవి, సోయం పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## కొమరం భీమ్ విగ్రహ ప్రతిష్టకు భూమిపూజ

**-ఆదివాసీ సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో విగ్రహ నిర్మాణానికి అడుగులు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



ఆదివాసీ సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో దుమ్ముగూడెం మండలం ములకపాడు సెంటర్‌లో కొమరం భీం విగ్రహ ప్రతిష్టకు శనివారం భూమి పూజ నిర్వహించారు. ఆదివాసీల ఆరాధ్యుడు, బ్రిటిష్ ఎదిరించిన పోరాట యోధుడు కొమురం భీం విగ్రహాన్ని నిర్మించాలని ఆదివాసీ సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ నిర్వహించింది. ఈ సందర్భంగా ములకపాడు గ్రామం వద్ద డా.బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం పక్కన కొమరం భీమ్ విగ్రహ నిర్మాణానికి భూమి పూజలు చేసి నిర్మాణానికి అడుగులు వేశారు. కొమరం భీమ్ విగ్రహం నిర్మాణం పూర్తి అయితే ఆయన స్ఫూర్తితో ప్రతి ఆదివాసీతమ హక్కులు అభివృద్ధి కోసం పోరాటాలు నిర్వహించేందుకు అవకాశం ఉంటుందని పలువురు ఆదివాసీ నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఐక్యకార్యాచరణ కమిటీ నాయకులు కొమరం దామోదర్‌రావు, సోయం కామరాజు, సరియం కోటేశ్వరరావు, సరియం రాజమ్మ, మాజీ జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, మాజీ ఎంపీపీ రేసులక్ష్మి, మాజీ ఎంపీటీసీలు సోడె తిరుపతిరావు, తెల్లం భీమరాజు, నాయకులు కణితి రాముడు, తెల్లం హరికృష్ణ, కారం పుల్లయ్య, ముర్రం వీరభద్రం, కణితి లక్ష్మణ్, సోడి చంటిబాబు, వాగే కృష్ణ, గొంద్రు నర్సింహారావు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## నిత్యాన్నదానానికి 4 క్వింటాల బియ్యం వితరణ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



మండల పరిధిలోని నర్సాపురం గ్రామంలో వెలసి ఉన్న ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రం చిన్నఅరుణాచల క్షేత్రంలో నిత్యాన్నదాన ప్రసాద కార్యక్రమానికి లక్ష్మీనగరం గ్రామానికి చెందిన కోట్ల రమేష్ అనే భక్తుడు 4 క్వింటాల బియ్యాన్ని దేవాలయ వ్యవస్థాపకుడు శివనాగస్వామికి అందించారు. ద్వాదశ జ్యోతిర్లింగక్షేత్రం చిన్నఅరుణాచలంలో భక్తులకు నిత్యాన్నదాన ప్రసాదం కోసం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతోషదాయకమని తన వంతు సహాయంగా 4క్వింటాల బియ్యాన్ని అందిస్తున్నట్లు ఈ సందర్భంగా భక్తుడు రమేష్ తెలిపారు. అన్నదాన కార్యక్రమానికి సహకరించిన కోట్ల రమేష్‌కు శివనాగస్వామి కృతజ్ఞతలుతెలిపారు.

## తోట కిషన్‌రావు ఉద్యోగ విరమణ సందర్భంగా ఘనసన్మానం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం ఆర్టీవో కార్యాలయంలోమోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్‌గా, భద్రాద్రికొత్తగూడెం జిల్లా డీటీవోగా బాధ్యతలు నిర్వహిస్తున్న తోట కిషన్‌రావు శనివారం పదవి విరమణ పొందారు. దీంతో పలువురు స్థానికులు, సిబ్బంది తోట కిషన్‌రావుకు శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ .. ఆయన అందించిన సేవలను నెమరు వేసుకుని సీతారామచంద్రస్వామి వారి ఆశీస్సులతో ఇన్ని రోజులు విధులు నిర్వహించిన ఆయన అందరి మన్ననలు అందుకుంటూ ఉద్యోగ విరమణ చేపట్టడం జరిగిందని ఆయన సేవలు ఎల్లప్పుడూ గుర్తు ఉంటాయని కొనియాడారు. అనంతరం తోట కిషన్‌రావు మాట్లాడుతూ .. సిబ్బంది తనకు ఎంతగానో సహకరించారని, వివిధ జిల్లాలో ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి రాముల వారి చెంత ఉద్యోగ విరమణ చేయడం చాలా సంతోషంగా ఉందని, ఇది తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

## మిషన్‌భగీరథ కార్మికులకు 5 నెలల బకాయి వేతనాలు చెల్లించాలి

భద్రాచలం క్రైం, ఆగస్టు 31 - ప్రభాతవార్త:

మిషన్ భగీరథ మంచినీటి సరఫరా విభాగంలో పనిచేస్తున్న భద్రాచలం కార్మికులకు రావాల్సిన 5 నెలల వేతన బకాయిలు దుమ్ముగూడెం మండలం కార్మికులకు రావాల్సిన ఆరేగు నెలల వేతన బకాయిలను వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బ్రహ్మచారి, సీఐటీయూ భద్రాచలం పట్టణ కన్వీనర్ ఎంబీ నర్సారెడ్డిలు డిమాండ్ చేశారు. నెలల తరబడి వేతనాలు రాకుండా కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అధికారులకు కాంట్రాక్టర్‌కు ఎన్నిసార్లు తమ గోడు వెళ్లబోసుకున్నా స్పందన లేదని అన్నారు. 18 నెలలుగా తమకు రావాల్సిన బిల్లులు ప్రభుత్వం నుంచి రాలేదని, అందువల్లనే తమకు జీతాలు చెల్లించలేని పరిస్థితి ఏర్పడిందని మరోవైపు కాంట్రాక్టర్ చెప్తున్నారు. ప్రజలకు నిత్యం నీటిని సరఫరా చేసే కార్మికులను ఇబ్బందులకు గురి చేయడం సరికాదని, వెంటనే వారికి వేతనాలు చెల్లించాలని కోరారు. ఈ సమావేశంలో ఎం.నాగరాజు, గద్దం స్వామి, బండారు శరత్‌బాబు, అప్పారి రాము పాల్గొన్నారు.




## టెండర్ల ద్వారా క్రీడాసామాగ్రి ఎంపిక

**- ఐటీడీఏ పీవో రాహుల్**

భద్రాచలం, ఆగస్టు 31 - ప్రభాతవార్త:



గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న కిన్నెరసాని, కాచనపల్లి క్రీడా పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రత్యేకమైన మెనుతో పాటు వివిధ క్రీడల్లో సాధన చేసి జాతీయ, అంతర్జాతీయ క్రీడల్లో పాల్గొని పథకాలు సాధించడానికి నాణ్యత గల క్రీడా సామాగ్రిని టెండర్ల ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందని ఐటీడీఏ పీవో బి.రాహుల్ అన్నారు. శనివారం తన ఛాంబర్‌లో క్రీడా పాఠశాలలకు సరఫరా చేసే క్రీడా పరికరాలను కమిటీ సభ్యులు, ఏజెన్సీ దారులు సమక్షంలో టెండర్ బాక్స్‌ను ఓపెన్ చేసి వివిధ క్రీడలకు సంబంధించిన పరికరాలను స్పోర్ట్స్ అధికారి, అసిస్టెంట్ స్పోర్ట్స్ అధికారి, కోచ్‌లు ఎంపిక చేసిన వాటిని టెండర్‌లో తక్కువ చూపిన ఏజెన్సీకి అప్పగించడం జరుగుతుందని అన్నారు. ఆర్చరీ, వాలీబాల్, కబడ్డీ మ్యాట్, షాట్‌పుట్, జావలింగ్ త్రో, హైజంప్ మ్యాట్, 27 రకాల క్రీడా పరికరాలను ఎంపిక చేసి ఆయా పాఠశాలలకు సరఫరా చేయడం జరుగుతుందని అన్నారు. పాఠశాలలకు సరఫరా చేసే క్రీడా వస్తువులు నాణ్యతగా ఉన్నది లేనిది సంబంధిత స్పోర్ట్స్ అధికారి, కోచ్‌లు పరిశీలించి తీసుకోవాలని, నాసిరకంగా ఉంటే వెంటనే పై అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. క్రీడలకు సంబంధించిన కోచ్‌లు తప్పనిసరిగా విద్యార్థులకు ప్రతీరోజు క్రమం తప్పకుండా వారికి నచ్చిన క్రీడల్లో సాధన చేయిస్తూ ఉండాలని, వారికి క్రీడల్లో మెళకువలు, సలహాలు, సూచనలు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీడీ ట్రైబల్ వెల్ఫేర్ మణెమ్మ, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, డీఎంజీసీసీ దావీద్, స్పోర్ట్స్ ఆఫీసర్ గోపాలరావు, సిబ్బంది రామకృష్ణారెడ్డి, రంగయ్య, కోచ్‌లు, ఏజెన్సీ యజమానులు పాల్గొన్నారు.

## 19 కేజీల గంజాయి పట్టివేత

భద్రాచలం క్రైం, ఆగస్టు 31 - ప్రభాతవార్త:



భద్రాచలం బ్రిడ్జి పాయింట్‌లో ఉన్న చెక్‌పోస్టు వదనద ఎక్సైజ్ అధికారులు తనిఖీలో మూడు లక్షల డెబ్బై ఐదు వేల విలువ చేసే 19 కేజీల గంజాయిని శనివారం స్వాధీనం చేసుకున్నారు. ముంబైకి చెందిన వ్యక్తి ఈ గంజాయిని ఒడిస్సా నుంచి ముంబైకి తరలిస్తుండగా ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకొని గంజాయిని సీజ్ చేసి ఎక్సైజ్ స్టేషన్‌కు తరలించారు. నిందితుడు ఈ గంజాయిని ఒడిస్సాలో ఒక కిలో రూ.4 వేల చొప్పున కొనుగోలు చేసి తీసుకొని వెళ్లి ముంబైలో 25 వేలకు ఒక కిలో చొప్పున విక్రయిసానతరని చెక్‌పోస్టు సీఐ లావణ్య వెల్లడించారు.

## డిగ్రీ విద్యార్థులు పోటీ పరీక్షల్లో మంచి ర్యాంకులు సాధించేలా కష్టపడి చదవాలి

భద్రాచలం, ఆగస్టు 31 - ప్రభాతవార్త:

డిగ్రీ ద్వితీయ, తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు పోటీ పరీక్షలలో పాల్గొని అత్యుత్తమ ర్యాంకులతో పాసై మీ జీవితాన్ని బంగారు బాటలో పయనించి మీ గ్రామానికి, తల్లిదండ్రులకు, విద్య నేర్పిన అధ్యాపకులకు, కళాశాలకు మంచిపేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఐటీడీఏ పీవో రాహుల్ తెలిపారు. శనివారం మణుగూరులోని గిరిజన గురుకుల సంక్షేమ డిగ్రీ కాలేజీ (బాలుర)ను సందర్శించారు. కళాశాలలోని తరగతి గదులను కళాశాల వసతి భోజనాలను సందర్శించి విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందిస్తుంది, లేని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కళాశాలలో చదువుతున్న విద్యార్థులు డిగ్రీ సెమిస్టర్‌తో పాటు సమకాలిన సమాజంలో జరుగుతున్న అంశాల పట్ల నిరంతరం అవగాహన కలిగి ఉండాలని, సమాజంలో స్త్రీల పట్ల ప్రత్యేకంగా గౌరవ సోదర, సోదరీ బావంతో కలిసి మెలిసి ఉండాలని, చదువుతో పాటు మీకు నచ్చిన క్రీడలను ఎంచుకొని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలన్నారు. అనంతరం కళాశాల వసతి, భోజనశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న ఆహారాన్ని నాణ్యతను గమనించి శుభ్రత పట్ల మెస్ మేనేజర్, వంట నిర్వాహకులు, వార్డెన్లు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ స్వప్న ఆకోజు, వైస్ ప్రిన్సిపాల్ బి.రవి, ఏవో కృష్ణ, అధ్యాపకులు పాల్గొన్నారు.

## సింగరేణి ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జీఎంకు సన్మానం

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 31 - (ప్రభాతవార్త):
సింగరేణి కాలరీస్ ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పదవీ విరమణ పొందుతున్న జీఎం పర్సనల్, జీఎం సెక్యూరిటీ బీఆర్ దీక్షితులును శనివారం సాయంత్రం ఆయన ఛాంబర్‌లో నాయకులు ఘనంగా సన్మానించారు. జనరల్ సెక్రటరీ ఆంతోటి నాగేశ్వరరావు



ఆధ్వర్యంలో సాయికుమార్, గోనె శ్రీకాంత్‌లు గజమాలతో జీఎంను సత్కరించి శాలువ కప్పి వీడ్కోలు పలికారు. కార్మికుల సమస్యల విషయంలో ఎవరైనా వారి దగ్గరకు న్యాయం కావాలని వస్తే వారికి తప్పకుండా పనిచేసేవాడని, ఎవరిని బాధపెట్టకుండా మంచి రిలేషన్‌షిప్ మెయింటెన్ చేసేవాడని అన్నారు. అతని సేవలు కొనియాడారు. ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, డిప్యూటీ జనరల్ సెక్రటరీ మిర్యాల రంగయ్య, జీఎం పర్సనల్ సామ్యూల్ స ఉధాకర్, జీఎం ఎడ్యుకేషన్ నికోలస్ లైజన్ సెల్ ఇంచార్జి అజయ్‌కుమార్, కలవల చంద్రశేఖర్‌రావు, మాలకొండయ్య, మూర్తి, రాజగోపాల్, నారాయణ, బందెల విజేందర్, ఊట్ల గణేష్‌లు పాల్గొన్నారు.

## ఏరియా స్టోర్స్‌లో బాధ్యతలు చేపట్టిన డీవైజీఎంకు స్వాగతం పలికిన నాయకులు

రుద్రంపూర్, ఆగస్టు 31 - (ప్రభాతవార్త):
సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని ఏరియా స్టోర్స్‌లో డీవైజీఎంగా ఇంచార్జి తీసుకున్న సూర్యనారాయణ రాజును ఏరియా స్టోర్స్‌లో



ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ ఆధ్వర్యంలో నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి స్వాగతం పలికారు. పుష్పగుచ్ఛాలు అందించారు. ఉద్యోగులకు సహాయక సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్టేట్స్ ఇంజనీర్లు నిఖిల్, యశస్వి, స్టోర్స్ పిట్ కార్యదర్శి నటరాజ్, జీకేఓసీపి పిట్ సెక్రటరి గోపు కుమారస్వామి, నాయకులు శంభు కృష్ణారావు, వసంత్, నాగేశ్వరరావు, కేవీ సుబ్రహ్మణ్యం, బుద్దారపు లక్ష్మయ్య, గవిని నాగరాజు, సాగర్, మొయినుద్దీన్, రాజేష్, స్టోర్ స్టాఫ్, మిత్రులు పాల్గొన్నారు.

## గణేష్ మంటపాలకు ఉచిత కరెంట్...

### - ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవడం తప్పనిసరి

### - ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కేవీ రంగాకిరణ్

కొత్తగూడెం, ఆగస్టు 31 - (ప్రభాతవార్త):
వినాయక చవితిని పురస్కరించుకొని సెప్టెంబర్ 7 నుంచి 17వ తేదీ వరకు జరిగే నిమజ్జనం వరకు మంటపాలు నిర్వహించే కమిటీ సభ్యులు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి ఉచిత కరెంట్ సౌకర్యం గవర్నమెంట్ ద్వారా లభిస్తుందని ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కేవీ రంగాకిరణ్ అన్నారు. కొత్తగూడెంలో శనివారం ఉత్సవ కమిటీని ఎన్నుకున్నారు. మంటపాల నిర్వాహకులు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి ఉచిత కరెంట్ సౌకర్యం, గవర్నమెంట్ ద్వారా లభిస్తుందని, గణేష్ మంటపాలు నిర్వాహకులు వారి పేర్లతో ఒక బ్యానర్ మంటపంలో పెట్టాలని సూచించారు. ఈ సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు.

అధ్యక్షుడితో పాటు గౌరవ అధ్యక్షుడిగా కంచర్ల చంద్రశేఖర్, వందనపు శ్రీధర్, ప్రధాన కార్యదర్శిగా దారా రమేష్, ఉపాధ్యక్షులుగా ఎర్రా కామేష్, లక్ష్మణ్, కూరా శ్రీధర్, గొడుగు శ్రీధర్, కాసుల వెంకట్‌లను నియమించారు. ఈ కార్యక్రమంలో మెరుగు చింతేశ్వరరావు, యాకయ్య, విజయలక్ష్మీ, సుజాత, సీత, గడిదేశి వెంకటేశ్వర్లు, భాస్కర్‌రెడ్డి, కిరణ్‌లు పాల్గొన్నారు.



## కార్మికుల హర్షం

రుద్రంపూర్, ఆగస్టు 31 - (ప్రభాతవార్త):
పీవీకే 5 మైన్ టెక్నీషియన్స్ కోసం టాయిలెట్స్ విషయంలో పడుతున్న ఇబ్బందులను ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ, సీఐటీయూ,



హెచ్‌ఎంఎస్, టీబీజీకేఎస్ తదితర సంఘాలన్నీ కలిసి గని యాజమాన్యానికి విన్నవించడం జరిగింది. యాజమాన్యం వెంటనే స్పందించి సివిల్ డిపార్ట్‌మెంట్ ద్వారా పనులు ప్రారంభించడం జరిగింది. ప్రారంభించబడిన టాయిలెట్స్ పనులను అన్ని యూనియన్లు, టెక్నీషియన్లు, కార్మికుల సమక్షంలో పరిశీలించడం జరిగింది. టాయిలెట్లు ఏర్పాటుకు సహకరించిన గని యాజమాన్యానికి, సివిల్ డిపార్ట్‌మెంట్ వారికి అన్ని యూనియన్ల తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిలక రాజయ్య, విజయగిరి శ్రీనివాస్, హనీఫ్, నెమిళ్ల వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, చిట్టిబాబు, గోపి, కిరణ్, అరుణ్, అక్బర్, జానీపాషా పాల్గొన్నారు.

## తనిఖీ చేసి ట్రాన్స్‌ఫార్మర్ల లోపాలను సవరించాలి

### - నాణ్యమైన విద్యుత్‌ను అందించేందుకు అధికారులు, సిబ్బంది కృషి చేయాలి

### - సమీక్షా సమావేశంలో ఎస్ఈ మహేందర్

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 31 - (ప్రభాతవార్త):
కొత్తగూడెం సర్కిల్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమీక్షా సమావేశంలో ఎస్ఈ జి.మహేందర్ మాట్లాడుతూ... డాటా బేస్ సమాచారం ఏ లోకేషన్‌లో అయితే ట్రాన్స్‌ఫార్మర్ ఫెయిల్ అయ్యే అవకాశం ఉన్న వాటిని తనిఖీ చేసి లోపాలను సవరించాలని, మరలా ఫెయిల్ కాకుండా సత్వర చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇప్పటివరకే చేపట్టిన యూనియన్ పోల్ నంబరింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని, మొబైల్ యాప్‌లో వివరాలను నమోదు చేయాలని అన్నారు. ఎవరైతే కేబుల్, బ్రాడ్ బ్యాండ్ ఆపరేటర్లు తమ కేబుల్‌ను విద్యుత్ స్తంభాలపై వేసుకుంటున్నారో వాటిని ఒక క్రమబద్ధ పద్ధతిలో సరిచేసుకొని బ్రేక్ డౌన్ పునరుద్ధరించే సమయంలో ఎలాంటి ఇబ్బందులు జరగకుండా చూసుకోవాలని అన్నారు. వ్యవసాయ సర్వీసులకు సంబంధించిన పంపుసెట్లకు విద్యుత్ ఇవ్వడానికి అంచనాలు, వర్క్ ఆర్డర్లను త్వరగా మంజూరు చేసి 30 - 45 రోజుల వ్యవధిలో కొత్త వ్యవసాయ కనెక్షన్లు మంజూరు చేయాలని, పంట కోతల తర్వాత, యాసంగి సీజన్ మధ్య కాలంలో పెండింగ్‌లో ఉన్న వ్యవసాయ కనెక్షన్లు మంజూరు చేయాలని అన్నారు. ఎక్కడైనా విద్యుత్ మీటర్లు లేని వినియోగదారులు ఉంటే అట్టి టీజీఎల్ వినియోగదారులు, 500 వాట్ల కంటే వారి యొక్క లోడ్ తక్కువ ఉంటే 500 కిలో వాట్ల వరకు తగిన ఛార్జీలు చెల్లించి కొత్త కనెక్షన్ పొందడానికి అవగాహన కల్పించాలని సూచించారు.




## వైద్యుడి నిర్లక్ష్యం వల్లనే నా కుమారుడు చనిపోయాడు...

### - సరైన వైద్యం అందించకపోవడంతోనే కొడుకును కోల్పోయాను

### - విలేఖరుల సమావేశంలో మంద వెంకటేశ్వర్లు

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 31 - (ప్రభాతవార్త):
పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో గత ఏడాది సెప్టెంబర్ 10వ తేదీన డెంగ్యూ జ్వరం వచ్చిందని నేను, నా కుమారుడు ఆస్పత్రిలో చేరగా... సదరు వైద్యుడి నిర్లక్ష్యం వల్లే నా కుమారుడు మంద రాకేష్ (25)



మృతి చెందినట్లు తండ్రి మంద వెంకటేశ్వర్లు ఆరోపించారు. స్థానిక బస్టాండ్ సెంటర్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. ఈ విషయమై త్రీటౌన్ పోలీస్ స్టేషన్‌లో తాను ఫిర్యాదు చేస్తే ప్రభుత్వ నిబంధనల ప్రకారం దీని మీద కలెక్టర్ ఒక విచారణ కమిటీ వేసి రిపోర్టు ఇవ్వడం జరిగిందని, ఆ విచారణ రిపోర్ట్‌లో డాక్టర్ నిర్లక్ష్యపు ట్రీట్‌మెంట్ వల్లే మంద రాకేష్ చనిపోయాడని రిపోర్టు తేల్చి చెప్పిందని అన్నారు. నా కుమారుడి చావుకు కారణమైన ఆస్పత్రి వైద్యుడిపై నూతన చట్టాల ప్రకారం హత్య కేసు, క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని, ఇంకొక బిడ్డ ఎవరు చనిపోకుండా ఉండాలంటే ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కొత్తగూడెంలో డెంగ్యూ మరణాలు ఆగిపోవాలని డాక్టర్లు దయచేసి వైద్యాన్ని వ్యాపారంగా చేయకుండా దైవంతో సమానంగా వైద్య వృత్తినత చూడాలని అన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థి, యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటా శివశంకర్, కూసపాటి శ్రీనివాస్, భూపతి అశోక్, మంద హనుమంతు, ఎస్సీ మహిళా నాయకురాలు నక్క సృజన తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో కంట్రోల్‌రూం ఏర్పాటు

కొత్తగూడెం కలెక్టరేట్, ఆగస్టు31 - (ప్రభాతవార్త):
జిల్లాకు నాలుగురోజుల పాటు భారీ వర్ష సూచన వచ్చిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. వర్షాలు, గోదావరి వరదల సమాచారాన్ని అందించడానికి కంట్రోల్‌రూంను ఏర్పాటు చేశారు. దీనిలో 18మంది సిబ్బంది కేటాయించామన్నారు. కంట్రోలురూం సేవలు 24గంటల పాటు అందుబాటులో ఉంటాయన్నారు. ప్రజలు అవసర సమయాల్లో కలెక్టరేట్ కార్యాలయంలోని 08744 - 241950 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

## భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

జూలూరుపాడు, ఆగస్టు 31 - (ప్రభాతవార్త):
వాతావరణ శాఖ సమాచారం ప్రకారం బుధవారం వరకు జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జూలూరుపాడు మండలంఒలని పంచాయతీ, గ్రామ పరిధిలోని ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని తహసీల్దార్ స్వాతిబిందు పేర్కొన్నారు. ప్రజలు సుదూర ప్రయాణాలు చేయవద్దని, మార్గమధ్యంలో ఉండే వాగులు, వంకలు దాటరాదని, చేపలు పట్టడానికి వెళ్లరాదని, విద్యుత్ స్తంభాల వద్ద అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పంచాయతీల కార్యదర్శులు, అధికారులందరూ సమైక్యంగా పనిచేసే ఎటువంటి నష్టం కలగకుండా తమవంతు బాధ్యతలు నిర్వహించాలని సూచించారు.

# మంటప నిర్వాహకులు తప్పకుండా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలి






- డీజేలు, మైకులు, భారీ సౌండ్ బాక్సులకు అనుమతులు లేవు
- పీస్ కమిటీ సమావేశంలో డీఎస్పీ అబ్దుల్ రెహమాన్

**కొత్తగూడెం క్రైం, ఆగస్టు 31 - ప్రభాతవార్త:** వినాయక మంటపాల ఏర్పాటు నిమజ్జనాల్లో తీసుకునే జాగ్రత్తల గురించి గణేష్ మంటప నిర్వాహకులకు కొన్ని మార్గదర్శకాలను జిల్లా ఎస్పీ విడుదల చేశారు. జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు ఆదేశాల మేరకు డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ ఆధ్వర్యంలో శనివారం పీస్ కమిటీ మీటింగ్‌ను నిర్వహించారు. గణేష్ మంటపాల నిర్వాహకులు తప్పకుండా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని, ఇలా ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవడం వల్ల అన్ని రకాల అనుమతులు, పోలీసుల నుంచి పూర్తి సమాచారం ఇతర సౌకర్యాలు అందుతాయని అన్నారు. ప్రతీ మంటపం వద్ద ఉండే వలంటీర్లు తమ పేర్లను తప్పకుండా నమోదు చేసుకోవాలని, డీజేలు, మైకులు, భారీ సౌండ్ బాక్సులకు అనుమతి లేదన్నారు. నిమజ్జన ఉత్సవాల్లో పాల్గొనే వారు మద్యం తీసుకోకుండా పట్టణం పరిసర ప్రాంతా ల్లో మద్యం దుకాణాలు మూసివేయాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముఖ్యంగా ట్రాఫిక్‌లో వాహనాలు ఇరుక్కుపోకుండా పూర్తి కండీషన్‌లో ఉన్న వాహనాలను వినాయకుని నిమజ్జనానికి తీసుకెళ్లాలని సూచించారు. ఎవరైనా బలవంతపు చందాలు వసూలు చేస్తే వెంటనే డయల్ 100కి ఫిర్యాదు చేయాలని పోలీసులు వెంటనే వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజలకు ఒకరి మతాన్ని మరొకరు గౌరవించుకొని గణేస్ నవరాత్రులు ముగిసే వరకు అందరూ సహనంతో ఉండాలని సోదర భావంతో మెలిగి నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, నిమజ్జన ప్రదేశాలకు చిన్న పిల్లలని తీసుకెళ్లవద్దని కోరారు. ప్రతీ ఒక్క మంటపం వద్ద పోలీసు బందోబస్తుని ఏర్పాటు చేస్తామని తెలిపారు. మున్సిపల్, విద్యుత్, ఆర్అండ్‌బీ, రెవెన్యూ సిబ్బంది తమతమ విధులను బాధ్యతతో పూర్తి చేయాలని, ప్రజలందరూ ప్రశాంతమైన వాతావరణంలో నిమజ్జన కార్యక్రమాన్ని చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా డీఎస్పీని సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ అబ్దుల్ రెహమాన్, చుంచుపల్లి సీఐ రాయల వెంకటేశ్వర్లు, వన్‌టౌన్ సీఐ కరుణాకర్, టూటౌన్ సీఐ రమేష్, త్రీటౌన్ సీఐ శివప్రసాద్, సుజాతనగర్, చుంచుపల్లి, టూటౌన్, త్రీటౌన్, వన్‌టౌన్, లక్ష్మీదేవిపల్లి ఎస్సైలతో పాటుగా కంచర్ల చంద్రశేఖర్, రంగా కిరణ్, దారా రమేష్, బీమా శ్రీధర్, రజాక్, అన్వర్, కాసుల వెంకట్, శ్రీరాములు, విశ్వ హిందూ కమిటీ సభ్యులు, గణేష్, క్రిస్టియన్స్ మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడి పదవి విరమణకి పాఠశాల బంద్

ం అందరు అక్కడికేనా
ం మర్కోడు పాఠశాలలేనా.......ఇతర పాఠశాలల కూడనా...
ం ప్రభుత్వ పాఠశాలు అస్థవ్యస్థం
ంప్రధానోపాధ్యాయుల ఫోన్లు కలవవు...
ఎంఈవో సమావేశంలో ఉన్నడట
ంపాఠశాలలో ఒక ఉపాధ్యాడైన ఉండాలి...
పాఠశాల ముసి వేయడానికి వీలులేదు డీఈవో

**ఆళ్ళపల్లి ఆగస్టు 31 ప్రభాతవార్త:** ఓ ఉపాధాయుడి పదవి విరమణ... ఇంకేముంది అందరికి పండగే ఇక పాఠశాలలోని విద్యార్థులు ఏటు పోతే మాకేంటి మేము వెళ్ళామా సరదగా గడిపామా అంతే....అన్నట్లుగా అను కున్నట్లుగా ఉన్నారు. మండల పరిదిలోని మర్కోడు లోని మండలపరిషత్ ప్రాథమిక పాఠశాల,జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలు శనివారం మధ్యాహ్నం 2 గంటల నుంచి పాఠశాలకు తాళాలు వేసి విద్యార్థులను ఇళ్ళకు పంపించడంతో విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు ఆరా తీయగా ఓ ఉపాధ్యాయుడి పదవి విరమణ కోసం పాఠశాలలకు తాళం వేశారని తెలియడంతో విద్యార్థుల తల్లి దండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తుడడంతో ప్రభాతవార్త గమనించి అందుబాటులో ఉన్న ప్రజలను, విద్యార్థులను అడుగగా మండలంలో ఓ ఉపాధ్యాయుడి పదవి విరమణ ఉందని అక్కడికి వెళ్ళి ఉంటరని తెలిపారు. మండలంలోనే అతి పెద్ద గ్రామం మర్కోడు పాఠశాలలే తాళాలు వేసి ముసి ఉంటే,చుట్టు ఉన్న ఇతర గ్రామాల పాఠశాలలు సైతం తాళలు వేసి ముసి ఉంటామని గ్రాహించాల్సిందే.అసలు పదవి విరమణకు పాఠశాలలు తాళాలు వేయడం ఏంటి....లేదా ఉపాధ్యాయులకు ఎన్ని పనులున్న ఏ ఒక్క ఉపాధ్యాయుడు రెండు పాఠశాలల్లో లేకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన చేందుతున్నారు. మద్యాహ్నంమే పాఠశాలలకు తాళలు వేసి వెళ్ళిన ఉపాధ్యాయులపై






విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ప్రదానో పాధ్యాయుల ప్రభాత వార్త వివరణకు చరవాణీ ద్వారా ప్రయాత్నించగా అందుబాటులోకి రాలేదని.ఇదే విషయంపై ఇన్‌చార్జ్ యంఈవో ను వివరణ అడుగుగా నేను సమావేశంలో ఉన్నానని అన్నారు.భద్రాద్రి కొత్తగూడెం డీఈవో సోమ శేకర్ శర్మను వివరణ కోరగా పాఠశాలకు తాళం వేసి పోవడం ఏంటని ఉపాధ్యాయుల్లో ఒకరైన ఉండాలని తాళాలు ముసి వేయడానికి వీలు లేదని,ఒకవేళ ముసివేసినట్లయితే చర్యలు తీసుకుంటామన్నారు.

## బజాజ్ పల్సర్ ఎన్ఎస్ 400 బైక్ ఆవిష్కరణ

**లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 31 - ప్రభాతవార్త:** ప్రముఖ ద్విచక్రవాహన సంస్థ బజాజ్ ఆటో లిమిటెడ్ నూతనంగా ప్రవేశపెట్టిన సరికొత్త బజాజ్ పల్సర్ ఎన్ఎస్400 మోటార్ సైకిల్‌ను కొత్తగూడెం పట్టణంలోని సాయి అంజన బజాజ్ మోటార్స్‌లో కొత్తగూడెం టాస్క్‌ఫోర్స్ సీఐ రమాకాంత్ శనివారం ఆవిష్కరించారు. ఆవిష్కరణ అనంతరం సాయి అంజన షోరూం అధినేత ఆకుల శ్రీనివాస్ మాట్లాడుతూ..,.. ఎన్ఎస్ 400 బైక్ స్టైలిష్‌గా యువతను ఆకర్షించే విధంగా ఉందని చెప్పారు. మొదటి ఎన్ఎస్ 400 బైక్‌ను పాల్వంచకు చెందిన మురళీకృష్ణకు సీఐ రమాకాంత్ చ ఏతుల మీదుగా అందించారు. ఇలాంటి హైపవర్ బైక్ నడిపే ముందు యువత తగు జాగ్రత్తలను పాటించాలని సీఐ సూచించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ వనజ, ఖయ్యూం, వర్క్స్ మేనేజర్ అనీల్, సీనియర్ అకౌంటెంట్ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.






## డీసీఎంఎస్ ఆస్తులు పరిరక్షిస్తాం: కొత్వాల

పాల్వంచ టౌన్, ఆగస్టు 31 - ప్రభాతవార్త:



ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి జిల్లా సహకార మార్కెటింగ్ శాఖకు చెందిన అన్ని ఆస్తులను పర్యవేక్షిస్తామని డీసీఎంఎస్ ఛైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఇటీవల మదిరలో ఉన్న డీసీఎంఎస్ స్థలాన్ని కొంతమంది ఆక్రమించడానికి యత్నించడాన్ని దృష్టిలో పెట్టుకొని శనివారం డీసీఎంఎస్ కార్యాలయంలో పాలకవర్గ సమావేశాన్ని అత్యవసరంగా జరిపారు. మధిర స్థలం ఆక్రమణకు గురికాకుండా పోలీస్‌శాఖ పూర్తిగా సహకరించిందని, వారికి కృతజ్ఞతలు తలెఇపారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ డైరెక్టర్లు నాగుబండి శ్రీనివాసరావు, పరుచూరి రవికుమార్, జక్కుల లక్ష్మయ్య, కుంచపు వెంకటేశ్వర్లు, తేళ్ల కోటయ్య, మారుతీ ఎట్టయ్య, బిజినెస్ మేనేజర్ సందీప్‌లు పాల్గొన్నారు.

## రుణమాఫీ అయిన ప్రతీ రైతుకు తిరిగి రుణాలు ఇవ్వాలి

- డీసీసీబీ సీఈవోను కలిసిన కొత్వాల



**పాల్వంచ టౌన్, ఆగస్టు 31 - ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల రుణమాఫీ చేసిన ప్రతీ రైతుకు తిరిగి రుణాలు ఇవ్వాలని డీసీఎంఎస్ ఛైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. శనివారం ఖమ్మంలోని జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డీసీసీబీ) సీఈఓ ఆబీద్ ఉర్ రెహమాన్‌ను కొత్వాలతో పాటు డీసీఎంఎస్ డైరెక్టర్లు కలిసి వినతి పత్రం ఇచ్చారు. అసైన్డ్ భూములకు పాస్ బుక్‌లు బ్యాంకులో ఉంచి, రుణాలు ఇవ్వాలని డీసీసీబీ ఆదేశాలను ఉపసంహరించాలని, రైతుల పాస్‌బుక్ లేకుండానే రుణ సౌకర్యం కలినపంచాలని అన్నారు. గతంలో పహణీల ద్వారా రుణాలు తీసుకున్న రైతుల రుణాలను రెన్యువల్ చేయాలన్నారు. ధరణి పోర్టల్‌లో ఆన్‌లైన్ తనఖా లేకుండానే మాఫీ అయిన రైతులకు తిరిగి రుణాలు ఇవ్వాలని కోరారు. డీసీసీబీ జనరల్ మేనేజర్‌లు పద్మావతి, వసంతరావు, డైరెక్టర్లు నాగుబండి శ్రీనివాసరావు, జక్కుల లక్ష్మయ్య, తేళ్ల కోటయ్య, పాల్వంచ సొసైటీ సీఈవో లక్ష్మీనారాయణలు పాల్గొన్నారు.

## జిల్లాలో ఐదుగురు ఎస్సైల బదిలీలు

*కొత్తగూడెం క్రైం, ఆగస్టు 31 - ప్రభాతవార్త:*

జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లలో పనిచేస్తున్న ఐదుగురు ఎస్సైలను బదిలీ చేస్తూ ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు. అశ్వారావుపేట ఎస్సై బి.సురేష్‌ను పాల్వంచ రూరల్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేశారు. పాల్వంచ రూరల్ ఎస్సైగా ఉన్న బి.శ్రీనివాస్‌ను భద్రాద్రి కొత్తగూడెం వీఆర్‌కు బదిలీ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం సీసీఎస్2లో ఉన్న కే.సుమన్‌ను పాల్వంచ టౌన్ ఎస్సైగా బదిలీ చేశారు. పాల్వంచ పట్టణ ఎస్సైగా పనిచేస్తూ సస్పెన్షన్‌కు గురైన ఎస్సై బి.రామును భద్రాద్రి కొత్తగూడెం వీఆర్‌కు బదిలీ చేశారు. ఖమ్మం కమిషనరేట్‌లో పనిచేస్తున్న టి.యాయాతిరాజును అశ్వారావుపేటకు బదిలీ చేశారు.

# కుర్షిద్ అహ్మద్‌కు రాష్ట్ర స్థాయి ఉత్తమ లెక్చరర్ అవార్డు

*భద్రాచలం, ప్రభాతవార్త :*



భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పొలిటికల్ సైన్స్ అధ్యాపకునిగా పనిచేసి ఇటీవల మణుగూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు బదిలీ అయిన కుర్షిద్ అహ్మద్ రాష్ట్ర స్థాయి ఉత్తమ లెక్చరర్ అవార్డుకు ఎంపికయ్యారు. ఈ మేరకు ఆయన ప్రభుత్వంనుంచి సమాచారం అందింది. సెప్టెంబర్ 5న జరుగనున్న గురుపూజోత్సవ వేడుకలో హైద్రాబాద్‌లో ఆయన అవార్డు స్వీకరించారు. కుర్షిద్ అహ్మద్‌ది పాల్వంచ పట్టణం. వీరి తల్లిదండ్రులు అబ్దుల్ రహీం, ఖాసింబీ, ఇంటర్ వరకు చదివి 1996లో కొత్తగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నాన్‌టీచింగ్ స్టాఫ్‌గా తన ప్రస్థానం మొదలుపెట్టారు. 2000 సంవత్సరంలో రికార్డు అసిస్టెంట్‌గా టేకులపల్లిలో పనిచేశారు. సీనియర్ అసిస్టెంట్‌గాములకలపల్లి కళాశాలలో పనిచేశారు. 2014 నుంచి 2024 వరకు భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పొలిటికల్ సైన్స్ లెక్చరర్‌గా విధులు నిర్వహించారు. ఇటీవల జరిగిన జనరల్ బదిలీల్లో మణుగూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వెళ్ళారు. కుర్షిద్ అహ్మద్‌కు చక్కని పేరు ఉంది. విద్యార్ధులు నూటికి నూరు శాతం ఫలితాలను సాధించారు. చక్కని విద్యాభ్యాసం చేస్తూ మరోవైపు సాంఘిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటారు. జన్మభూమి కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని విద్యార్ధులను ప్రోత్సహించిన నేపథ్యంలో 2001లోనే ఆనాటి ఖమ్మం జిల్లా కలెక్టర్ గిరిధర్ చేతులమీదుగా ఉత్తమ సేవా పథకం అందుకున్నారు. హరితహారం, ఓటర్ నమోదు కార్యక్రమాల్లో తన దైన శైలిలీ సేవలందించారు. సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించి బాలబాలికల్లో చైతన్యాన్ని తీసుకువచ్చారు. 2020లో భద్రాచలం రోటరీ క్లబ్ ఉత్తమ అధ్యాపక అవార్డు ఇచ్చి సత్కరించింది. 2022లో ఆచార్య ఎడ్యుకేషన్ సొసైటీ ఉత్తమ లెక్చరర్ పురస్కారం ఇచ్చి గౌరవించింది. ప్రభుత్వంచే జిల్లా అధ్యాపక అవార్డును కూడా తీసుకున్నారు. కుర్షిద్ అహ్మద్ అందించిన సేవలకు గాను తెలంగాణ ప్రభుత్వం ఉత్తమ లెక్చరర్ అవార్డుకు ఎంపిక చేయడం విశేషం. ఈ సందర్భంగా భద్రాచలం గిరిజన గురుకుల కళాశాల చరిత్ర అధ్యాపకులు తోటమళ్ళ బాలయోగి ప్రత్యేక ప్రశంసలు అందజేశారు. భవిష్యత్తులో మరిన్ని అవార్డులు అందిపుచ్చుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

# అభయాంజనేయస్వామి వారి దేవాలయంలో ప్రత్యేక పూజలు

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*

శనివారం త్రయోదశి పర్వదినంను పురస్కరించుకుని మండలంలోని నాగినేనిప్రోలురెడ్డిపాలెం గ్రామంలో వేంచేసి ఉన్న అభయాంజనేయ స్వామి వారి గుడిలో సాకేతపురం ఆంజనేయ స్వామి భక్త బృందంవారిచే హనుమాన్ చాలీసా పారాయణం చేయడం జరిగింది. అదేవిధంగాఅధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పూజా కార్యక్రమాలను నిర్వహించి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా విశ్వహిందూ మహాసంగ్ పరిషత్ ప్రధాన కార్యదర్శి జాతీయమానవ హక్కుల పరిరక్షణ సమితి ప్రతినిధి గోవిందరెడ్డి మాట్లాడుతూ .. మన సనాతన ధర్మాన్నా, ధర్మం కోసం బాధ్యతగా తమ ఇండ్లలో భగవద్గీత రామాయణం పుస్తకాలు ఉండేటట్లు చూసుకుని నిత్యం పారాయణం చేస్తూ అది పిల్లలకు కూడా అలవాటు చేయాలని, గుళ్ళలో భక్తి కార్యక్రమాలు జరిపించి అన్నదానాలు చేయాలని సూచించారు. దేవాలయానికి భక్తి పరంగా, ఇంకేమైనా సమస్యలు వస్తే తమకు తెలియజేయాలని, ఆ సమస్య పరిష్కరించడం కోసం కృషి చేస్తామని అన్నారు.

# ఉద్యోగికి పదవీ విరమణ సహజం

*బచ్చన్నపేట, ఆగస్టు 31 ప్రభాతవార్త :*

ప్రతీ ఉద్యోగికి పదవీ విరమణ సహజం అని కొడ్వ టూరు సిద్దేశ్వర స్వామి దేవస్థానం ఈవో చిందం వంశీ అన్నా రు. శనివా రం దేవస్థానం వద్ద జూనియ ర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న వి.మధు దేవాలయంలో 34సంవత్సరాలుగా విధులు నిర్వహించి శనివారం పదవీ విరమణ కార్యక్రమం సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఈవో వంశీ, ఆలయ ముఖ్య అర్చకులు ఓం నమశ్శివాయ, అర్చకులు మహాశివుడు, సంగమేశ్వర్, సదాశివుడు, దేవాలయ సిబ్బంది లక్ష్మీకాంత్‌రెడ్డి, శ్రీనివాస్, రామచంద్రస్వామి, దేవస్థానం జూనియర్ అసిస్టెంట్ జీడికల్ కె.రాములు, శ్రీకోదండరామస్వామి దేవస్థానం నవాబుపేట జూనియర్ అసిస్టెంట్ రాజేందర్‌రెడ్డి పాల్గొన్నారు.



# ఘనంగా శ్రావణమాసం చివరి శనివారం పూజలు

## -వైభవంగా శ్రీఅభయ ఆంజనేయస్వామి వార్షికోత్సవం

*రఘునాథపల్లి, ఆగస్టు 31 ప్రభాతవార్త :*



శ్రావణమాసం చివరి శనివారం కావడంతో రఘునాథపల్లి మండలకేంద్రంలోని శ్రీ మహాదేవ స్వామి దేవాలయ ప్రాంగణంలో భక్తులు ప్రజలతో కిటకిటలాడింది. మహిళలు ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. అభయాంజనేయస్వామి విగ్రహం ఏర్పాటు చేసి మూడుసంవత్సరాలు పూర్తికావడంతో ఆంజనేయస్వామి విగ్రహ దాత బచ్చు భలేశ్వరి చిరంజీవి గుప్త దంపతుల నేపథ్యంలో ప్రత్యేక అభిషేకాలు, పూజలు ఏర్పాటుచేశారు. ఆలయ ప్రాంగణంలో పూజారి పిండిప్రోలు శ్రీనివాస్‌శర్మ నేపథ్యంలో అత్యంత భక్తిశ్రద్ధలతో ఆంజనేయస్వామికి అర్చన ఏర్పాటుచేశారు. భక్తులకు తీర్థప్రసాదం అందచేశారు.కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వై.కుమార్‌గౌడ్, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు కోళ్లరవి, చింతకింది కృష్ణమూర్తి, గ్రామ ప్రముఖ వ్యాపార వేత్తలు వేదకుమార్, బచ్చు శ్రీధర్ ప్రియాంక, బచ్చుశ్రీనివాస్, బెల్దె శ్రీనివాస్, గౌరిశంకర్, లగిశెట్టి లింగయ్య, పోకల పోషనాథం, కరుణాకర్, సంపత్, కోళ్లరాజు పాల్గొన్నారు.

# శ్రీసోమేశ్వర ఆలయ ఈవోగా మోహన్‌బాబు

*పాలకుర్తి, ఆగస్టు 31 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండలకేంద్రంలో శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఇన్‌చార్జి ఈవోగా మోహన్‌బాబు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం మోమన్‌బాబు శ్రీమత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవాలయం ఈవోగా విధుల్లో ఉన్నారు. ఇప్పటివరకు పాలకుర్తి ఆలయ ఇన్‌చార్జి ఈవోగా పనిచేసిన శ్రీకోదండరామస్వామి దేవాలయం నవాబుపేట ఈవో భాగం లక్ష్మీప్రసన్న సెలవుపై వెళ్లగా ఇన్‌చార్జి ఈవోగా మోహన్‌బాబు బాధ్యత స్వీకరించారు.

# ఉద్యోగికి పదవీ విరమణ సహజం

*బచ్చన్నపేట, ఆగస్టు 31 ప్రభాతవార్త :*



ప్రతీ ఉద్యోగికి పదవీ విరమణ సహజం అని కొడ్వ టూరు సిద్దేశ్వర స్వామి దేవస్థానం ఈవో చిందం వంశీ అన్నా రు. శనివా రం దేవస్థానం వద్ద జూనియ ర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న వి.మధు దేవాలయంలో 34సంవత్సరాలుగా విధులు నిర్వహించి శనివారం పదవీ విరమణ కార్యక్రమం సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఈవో వంశీ, ఆలయ ముఖ్య అర్చకులు ఓం నమశ్శివాయ, అర్చకులు మహాశివుడు, సంగమేశ్వర్, సదాశివుడు, దేవాలయ సిబ్బంది లక్ష్మీకాంత్‌రెడ్డి, శ్రీనివాస్, రామచంద్రస్వామి, దేవస్థానం జూనియర్ అసిస్టెంట్ జీడికల్ కె.రాములు, శ్రీకోదండరామస్వామి దేవస్థానం నవాబుపేట జూనియర్ అసిస్టెంట్ రాజేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

# బాలికల వసతిగృహ సంక్షేమ అధికారి కవిత సస్పెన్షన్

*జనగామ టౌన్, ఆగస్టు 31 ప్రభాతవార్త :*

షెడ్యూల్డ్ కులాల కళాశాల బాలికల వసతిగృహ సంక్షేమ అధికారి టి.కవితను జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా శనివారం సస్పెన్షన్ చేసినట్లు జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధి అధికారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జనగామ పట్టణంలోని ధర్మకంచలోగల షెడ్యూల్డ్ కులాల కళాశాల బాలికల వసతి గృహాన్ని ఈనెల 13వ తేదీన ఏసీబీ అధికారులు తనిఖీలు నిర్వహించి తనిఖీలో సంబంధిత వసతి గృహంలో వంటగది, స్టోర్ రూమ్ బాత్‌రూంలు పరిశుభ్రంగా లేవని, వసతి గృహ సంక్షేమ అధికారి హాస్టల్ రిజిస్టర్లు సరిగా నిర్వహించలేదని, విద్యార్థినులకు అందించాల్సిన కాస్మోటిక్ చార్జీలు చెల్లించలేదని జిల్లా కలెక్టర్‌కు ప్రాథమిక నివేదిక అందించిన నేపథ్యంలో వసతిగృహ అధికారి కవితను జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేసినట్లు పేర్కొన్నారు.




# అత్యవసరమైతేనే ప్రజలు బయటకు రావాలి

## - తహసీల్దార్ సూర్యనారాయణ

*పినపాక, ఆగస్టు 31 - ప్రభాతవార్త:*



రాబోయే రెండు రోజులు జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు ఉన్నాయని వాతావరణ శాఖ ఉన్నతాధికారులు ప్రకటించిన నేపద్యంలో మండల ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని మండల తహసీల్దార్ సూర్యనారాయణ సూచించారు. గత రెండు రోజులుగా పడుతున్న వర్షాలతో ఇప్పటికే పరిసర ప్రాంతాల్లో వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయన్నారు. భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు. అదే విధంగా వాగులు, చెరువులలో చేపల వేటకు వెళ్లే మత్స్యకారులు, యువకులు బయటకు వెళ్లవద్దని సూచించారు. వర్ష ప్రభావంతో వాగులు, వంకలు పొంగే ప్రాంతాల్లో వాటిని దాటే ప్రయత్నం చేయవద్దని అన్నారు. ప్రజలకెవరికైనా అత్యవసరం ఇబ్బందులు తలెత్తినట్లైతే స్థానిక రెవెన్యూ పంచాయతీరాజ్ అధికారులకు, సిబ్బందికి సమాచారం అందించాలని కోరారు.

# రామపురం, గార్లపాడు గ్రామాలలో రుణమాఫీ పై రేషన్ కార్డు లేని రైతుల కుటుంబ సభ్యుల నిర్ధారణ సర్వే

*బోనకల్ ఆగస్టు 31, ప్రభాతవార్త :*



మండల పరిధిలో రామాపురం, గార్లపాడు గ్రామాలలో రేషన్ కార్డు లేని రైతుల కుటుంబ సభ్యుల నిర్ధారణ కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి కొండూరి విజయభాస్కర్‌రెడ్డిచే నిర్వహించబడింది. రామాపురం గ్రామంలో నేడు నిర్వహించిన సర్వేలో మొత్తం 10 రైతు కుటుంబ సభ్యులకు గాను 8 రైతు కుటుంబ సభ్యుల నిర్ధారణ చేశారు. గార్లపాడు గ్రామంలో మొత్తం 64రైతు కుటుంబ సభ్యులకు గాను, 31రైతు కుటుంబ సభ్యుల నిర్ధారణ చేశారు. అదే విధంగా గ్రామాల నుంచి వచ్చిన 33మంది రైతుల కుటుంబ సభ్యుల నిర్ధారణ చేశారు. షెడ్యూల్ ప్రకారం రేషన్ కార్డు లేని రైతులు ఆయా గ్రామాలలో ధృవీకరణ పత్రంతో పాటు, కుటుంబ సభ్యుల ఆధార్ జిరాక్స్‌లు, లోన్ అకౌంట్ జిరాక్సులు, పట్టాదారు పాస్ బుక్ నకలు వంటి వివరాలతో మండల వ్యవసాయాధికాఇర, వ్యవసాయ విస్తరణాధికారుల బృందాన్ని సంప్రదించాలని, షెడ్యూల్ ప్రకారం సెప్టెంబర్ 2న చిరునోముల, చొప్పకట్లపాలెం గ్రామ పంచాయితీ కార్యాలయాల నందు కుటుంబ సభ్యుల నిర్ధారణ నిర్వహించడం జరుగుతుంది. కావున అర్హత ఉన్నటువంటి రైతులు గమనించి సంబంధిత పత్రాలతో వ్యవసాయ శాఖ బృందాన్ని సంప్రదించగలరు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారులు బద్దల కార్తీక్, బంధం రజిత, మరీదు త్రివేణి, గోగుల హరికృష్ణ, షేక్ హుస్సేన్, సాహెబ్, ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి కలెక్టర్



**- జిల్లాకు వాతావరణశాఖ భారీ వర్ష సూచన**

**- ఈనెల 4వరకు విస్తారంగా వర్షాలు**

**కొత్తగూడెం కలెక్టరేట్, ఆగస్టు31 - ప్రభాతవార్త:** జిల్లాకు భారీ వర్ష సూచనలు ఉన్న నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ సూచించారు. ఈనెల 4తేదీ వరకు జిల్లాలో భారీ వర్షాలు నమోదవుతున్నట్లు వాతావరణశాఖ పేర్కొన్న నేపథ్యంలో పట్టణాలు, పంచాయతీల్లోని లోతట్టు ప్రాంతాల ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, సుదూర ప్రాంత ప్రయాణాలు మానుకోవాలన్నారు. ప్రయాణ మార్గాల్లో నీటితో పొర్లుతున్న వాగులు, వంకలను దాటరాదన్నారు. మట్టిగోడలు, పాకల ఇళ్లలో నివసించే ప్రజలు సురక్షిత ప్రదేశాలకు చేరుకోవాలని కొరారు. అధికారులు, ఉద్యోగులు సమిష్టిగా పనిచేసి నష్టం కలుగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

# సుద్దవాగుతండా అంగన్‌వాడీ కేంద్రం పరిశీలన

**- విచారించిన జిల్లా అధికారులు**

**ఖమ్మంరూరల్, ఆగస్టు 31, ప్రభాతవార్త:** సుద్దవాగుతండ అంగన్‌వాడీ కేంద్రంపై వచ్చినటు వంటి కథనం "ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌కు అంగన్‌వాడీ గుడ్లు" కథనంపై జిల్లా సంక్షేమ అధికారి, సిడిపివో,ఏసిడిపిఒ,సెక్టార్ సూపర్‌వైజర్‌లు, గ్రామస్తులు, మాజీ సర్పంచ్ విలేకరుల సమక్షంలో గర్భిణీలను బాలింతలను, చిన్నపిల్లల తల్లిదండ్రులను శనివారం విచారించడం జరిగింది. ఈ విచారణలో గర్భిణీలు,బాలింతలు 7 నెలల నుండి 3 సంవత్సరాల తల్లిదండ్రులు, 3-6 సంవత్సరాల లబ్ధిదారులు మాకు అందాల్సినవి అన్నీ సరైన సమయానికి అందుతున్నాయని తెలియజేశారు.టీచర్,ఆయాలు ప్రతీరోజు అంగన్‌వాడీ సెంటర్‌కు వస్తున్నారన్నారు సుద్దవాగు తండ గ్రామ ప్రజలు అంగన్‌వాడీ కేంద్రం గురించి వచ్చిన కథనంపై ప్రతిస్పందిస్తూ మా గ్రామ అంగన్‌వాడీ కేంద్రం గురించి వచ్చిన కథనంలో వాస్తవం లేదని గర్భిణీలకు,బాలింతలకు చిన్నపిల్లలకు అంగన్‌వాడీ కేంద్రం నుండి వచ్చే పౌష్టికాహారం అన్ని విదాలా సరైన సమయంలో అందుతున్నాయని తెలియజేశారు. టెక్ హోమ్‌రేషన్ ప్రతి నెల సరైన సమయంలోనే అందుతున్నాయని తెలియజేశారు. అంగన్‌వాడీ కేంద్రానికి చెందిన గుడ్లు పాస్ట్‌ఫుడ్ సెంటర్లకు తరలిస్తున్నారన్న కథనంలో వాస్తవం లేదని తెలియజేశారు. అంగన్‌వాడీ టీచర్ తన విధులను సక్రమంగానే సమయానికి వచ్చి కేంద్రాన్ని తెరిచి తన విధులను నిర్వహిస్తున్నారన్నారు. కాకరవాయి గ్రామంలో దుర్గమ్మ జాతర ఉండడంతో అంగన్ వాడీ టీచరు సెలవు పెట్టడం వలన అంగన్‌వాడీ ఆయా అంగన్‌వాడీ కేంద్రంను తెరిచి పిల్లలకు మధ్యాహ్నాబోజనం అందించారన్నారు. కావున వివిధ పత్రికల్లో వచ్చిన కథనం పూర్తిగా అవాస్తవం అని అధికారులు తెలియజేశారు.



# చినుకులు పడితే చాలు... పంతుళ్లు పరార్



**- వర్షం వంకతో పత్తాలేని ప్రభుత్వ ఉపాధ్యాయులు**

**- టీచర్లకు వంత పలుకుతున్న మండల విద్యాశాఖ**

**చంద్రుగొండ, ఆగస్టు 31 - ప్రభాతవార్త:** మండలంలోని విద్యాశాఖ గాడి తప్పింది.ఇ.. మండలంలో వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఇతర మండలాల, జిల్లాల నుంచి రావడంతో పాఠశాలలకు సమయానికి రాలేకపోతున్నారు. దాన్ని కప్పు పుచ్చుకునే క్రమంలో సంబంధిత కాంప్లెక్స్ హెచ్‌ఎం, మండల విద్యాశాఖ అధికారులు వారికి వత్తాసు పలకుతున్నారు. మండలంలో పనిచేస్తున్న పంతుళ్లు ఉదయం పది గంటలు కావస్తున్నా పంతులు ఉదయం పది గంటలు కావస్తున్నా ఇండ్ల వద్దనే ఉంటున్నారంటూ విమర్శలు వస్తున్నాయి. ఇకపోతే సమయానికి పాఠశాలకు పంపించి విద్యార్థులు, తల్లిదండ్రులు పంతుళ్ల సేమయానికి రాకపోవడంతో తమ పిల్లలకు ఏదైనా జరగకూడదని జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ఆందోళన చెందుతున్నారు. అయినా చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకునే కంటే ముందుగానే ఇలాంటి పంతుళ్లపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. లక్షల్లో ప్రభుత్వ జీతాలు తీసుకుంటూ సమయపాలన పాటించని పంతులుపై వెంటనే సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారను. అందులోని భాగంగానే శనివారం మండలంలోని రావికంపాడు పంచాయతీ దుబ్బతండా గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో ఇద్దరు టీచర్లు పనిచేస్తున్నారని సమాచారం. శనివారం ఒకరు టీసీ క్లాసులకు వెళ్లగా, మరొక ఉపాధ్యాయుడు వర్షం వంకతో ఉదయం సుమారు 10 కావస్తున్నా పంతులు పత్తా లేదు. అటుగా వెళ్లిన ప్రభాతవార్త కంటపడింది. అప్పటికే పాఠశాలకు 20 మందికి పైగా వచ్చిన విద్యార్థులు గుంపులు గుంపులుగా కూర్చొని ఆటలు ఆడుకుంటుంటే ఉపాధ్యాయుడు కూర్చునే కుర్చీ ఖాళీగా ఎక్కిరిస్తుంది. అక్కడే ఉన్న అంగన్‌వాడీ టీచర్లను పంతులు ఆచూకీ కోసం అడుగగా వర్షం కారణంగా మరొకటి బండి టైర్ పంచర్ అయినట్లు చెప్పుకొచ్చారు. విద్యార్థులను అడుగగా మా సార్ రాలేదు అంటూ తెలిపారు.

**ఇక ఈ కథ ఇలా ఉంటే..** వివరణ కోరేందుకు, మండల విద్యాశాఖ అధికారిని సంప్రదించగా అతగాడు పంతుళ్లకు వత్తాసుగా ... నన్ను అడిగే పర్మిషన్‌తో బయటికి వెళ్లాడు అంటూ కవర్ చేస్తున్న విద్యాశాఖ అధికారి ప్రభాతవార్త అడిగిన విషయం ఒకటైతే ఆయన చెప్పే విషయం మరొకటి కావడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తుంది. ఆ పాఠశాల పంతులు అసలు విషయం తెలుసుకున్న మండల విద్యాశాఖాధికారి వాస్తవం ఒప్పుకున్నారు. స్కూల్‌కు లేటుగా వచ్చిన మాట వాస్తమే అంటూ తెలిపారు. అసలే ఇద్దరు టీచర్లు కావడం, ఒకరు శనివారం టీసీ క్లాసులకు వెళ్లడం, ఉన్న ఒక్క టీచర్ బయటికి వెళ్లేందుకు పర్మిషన్ ఇవ్వడంపై సదరు అధికారిపై విద్యార్థుల తల్లిదండ్రులు మండిపడుతున్నారు. ఉపాధ్యాయులు లేని సమయంలో మా పిల్లలకు ఏదైనా జరగకూడనిది జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే మండలంలోని ఓ ఉపాధ్యాయుడు పదవీ విరమణ చేస్తుంటే ఉపాధ్యాయులందరూ అక్కడ దర్శనమివ్వడం గమనార్హం. మండలంలో పనిచేస్తున్న టీచర్లు అందరూ మండ లంలోని ఉండి పాఠశాలకు సమయపాలన పాటించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

**టీచర్ వివరణ కోరగా...** పాఠశాలకు ప్రతీరోజు సమయానికి వస్తున్నాను. ఈ రోజు వర్షం అదే విధంగా నా బైక్ టైర్ పంచర్ కావడంతో లేట్ అయింది. అదే విషయాన్ని సంబంధిత కాంప్లెక్స్ హెచ్‌ఎంకు తెలిపా అంటూ వివరణ ఇచ్చారు. కాంప్లెక్స్ హెచ్‌ఎం వివరణ కోరేందుకు ప్రభాతవార్త ప్రయత్నించగా స్పందించకపోవడం గమనార్హం.

# మణుగూరు ఏరియాలో 67శాతం బొగ్గు ఉత్పత్తి నమోదు

**- ఏరియా జీఎం దుర్గం రామచందర్**

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 31 :** సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో గడిచిన మాసంలో 67శాతం బొగ్గు ఉత్పత్తి నమోదైనట్లు ఏరియా జీఎం దుర్గం రామచందర్ తెలిపారు. ఆయన శనివారం స్థానిక జీఎం కార్యాలయంలోని కాన్ఫిరెన్స్‌హాలు నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అత్యధికంగా వర్షాలు కురవడం వలన బొగ్గు ఉత్పత్తికి అంతరాయం ఏర్పడిందన్నారు. ఏరియాలో 7,98,500 టన్నులకు గాను 5,36,474 టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించామన్నారు. ఓవర్‌బర్డెన్ 11లక్షల క్యూబిక్ మీటర్ల లక్ష్యానికి గాను 8.87లక్షల క్యూబిక్ మీటర్లు తీయడం జరిగిందన్నారు. ఏరియాలో 6,95,105 టన్నుల బొగ్గును రవాణా చేయడం జరిగిందన్నారు. ఇందులో రైలుమార్గం ద్వారా 3,30,809 టన్నులు, రోడ్డుమార్గం ద్వారా 3,46,953 టన్నులు, రోప్‌వే ద్వారా 44,343 టన్నులు మొత్తం 6,95,105 టన్నుల బొగ్గును రవాణా చేసినట్లు ఆయన తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్, ఏజీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, ఏరియా ఇంజనీరు ఆర్.శ్రీనివాస్, కేపీయూజీ పీవో వీరభద్రరావు, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, డీజీఎం(ఐఈడీ) కె.వెంకట్రావు, డీవైసీఎంవో మేరీకుమారి, సెక్యూరిటీ ఆఫీసర్ కట్ల శ్రీనివాస్, పర్సనల్ ఆఫీసర్ సింగు శ్రీనివాస్, ఫైనాన్స్‌మేనేజర్ రమేష్‌లు పాల్గొన్నారు.

# "భారీ"ష్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

**ఉమ్మడి జిల్లా ప్రజలకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచన**



**ఖమ్మం రూరల్, ఆగస్టు 31, ప్రభాతవార్త:** రాబోయే రెండు మూడు రోజుల పాటు కూడా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణశాఖ తెలిపిందని కావున ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రజలకు సూచించారు. అత్యవసరం అయితే తప్ప ప్రయాణాలు చేయవద్దని కోరారు. లోతట్టు ప్రాంతాల్లో నివాసం ఉండే ప్రజలకు కావాల్సిన ఏర్పాట్లను సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. ప్రజలకు ఏదైనా ఇబ్బందులు ఉంటే స్థానిక అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఎప్పటికప్పుడు వాతావరణ పరిస్థితిని అంచనా వేసి ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులను ఆదేశించారు.

## 28న జాతీయ లోక్ అదాలత్

# గత టార్గెట్‌ను అధిగమించాలి

**జిల్లా న్యాయమూర్తి జి.రాజగోపాల్**

**ఖమ్మం లీగల్, ఆగస్టు 31, ప్రభాతవార్త:** సెప్టెంబర్ 28 శనివారం నాడు జిల్లా వ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత నిర్వహించనున్నామని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ జి.రాజగోపాల్ అన్నారు. జాతీయ లోక్ అదాలత్ విజయవంతానికి గాను తీసుకోవాల్సిన చర్యలను చర్చించే నిమిత్తం శనివారం న్యాయమూర్తి పోలీస్, న్యాయాధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాస్తవానికి సెప్టెంబర్ 14న జాతీయ లోక్‌అదాలత్ నిర్వహించాల్సి ఉందని కానీ గణేష్ ఉత్సవాలను పురస్కరించుకొని పోలీసుల ఇబ్బందిని దృష్టిలో ఉంచుకొని తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ జాతీయ లోక్ అదాలత్‌ను ఈనెల 28న నిర్వహించాల్సిందిగా ఆదేశాలు జారీ చేసిందన్నారు. అదనంగా లభించిన 14రోజులను సద్వినియోగం చేసుకోని అధిక సంఖ్యలో కేసులను పరిష్కరించాల్సిందిగా ఆయన పోలీస్ అధికారులను కోరారు. గతంలో మాదిరిగానే ఈసారి కూడా సైబర్ క్రైమ్ కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరిస్తామన్నారు. గత లోక్ అదాలతో పరిష్కరించాలని ఆయన సంబంధికులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు వి.అపర్ణ, కె.వి.చంద్రశేఖరరావు, వి.మాధవి, ఆర్.శాంతి, లత, బి.రజిని, అదనపు డిసిపి నరేష్, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# రుణమాఫీ సర్వేని తనిఖీ

**సహాయ వ్యవసాయ సంచాలకులు, మధిర ఎస్ విజయచంద్ర**





**ఎర్రుపాలెం ఆగస్టు 31, ప్రభాతవార్త :** మండల పరిధిలో మీనవోలు గ్రామంలో రేషన్ కార్డు లేని రైతుల కుటుంబ సభ్యుల నిర్ధారణ కార్యక్రమం మండల వ్యవసాయాధికారి ఎం రాధచే నిర్వహించారు. షెడ్యూల్ ప్రకారం రేషన్ కార్డు లేని రైతులు ఆయా గ్రామాలలో ధృవీకరణ పత్రంతో పాటు కుటుంబ సభ్యుల ఆధార్ జిరాక్స్‌లు, లోన్ అకౌంట్ జిరాక్సులు, పట్టాదారు పాసు బుక్ నకలు వంటి వివరాలతో మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారుల బృందాన్ని సంప్రదించాలని ఏడీప పేర్కొన్నారు. షెడ్యూల్ ప్రకారం సెప్టెంబర్ 2న ఎర్రుపాలెం రైతు వేధిక నందు కుటుంబ సభ్యులు నిర్ధారణ నిర్వహించడం జరుగుతుంది. కావున అర్హత ఉన్నటువంటి రైతులు గమనించి సంబంధిత పత్రాలతో వ్యవసాయ శాఖ బృందాన్ని సంప్రదించాలని ఏడీప తెలిపారు. వ్యవసాయ విస్తరణాధికారులు బాలకృష్ణ, సింధూర్, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ఖమ్మం వ్యవసాయ మార్కెట్ యార్డ్‌ను తనిఖీ చేసిన మంత్రి తుమ్మల



**ఖమ్మం,ఆగస్టు 31, ప్రభాతవార్త:** ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో ఏర్పాటు చేసిన పెసర కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర వ్యవసాయ,మార్కెటింగ్, సహకార,చేనేత,జౌళీశాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రానికి వచ్చిన పెసరను మంత్రి పరిశీలించారు. వాతావరణ పరిస్థితులను తేమ శాతం నిర్దారిత ప్రమాణం కంటే ఎక్కువగా ఉందన్నారు. ఎఫ్ఏక్యూ ప్రమాణాల మేరకు ఉన్న పెసరకు కనీస మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. మంత్రి తనిఖీ సందర్భంగా జిల్లా మార్క్‌ఫెడ్ అధికారి సునీత, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య,అధికారులు,రైతులు తదితరులు ఉన్నారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్లూరల్, ఖమ్మం రూరల్

# మార్క్సిజం ఓ శాస్త్రీయ సిద్ధాంతం

**కాలంతో పాటు మార్క్సిజం పయనం**
**కమ్యూనిస్టులు దృఢంగా ఉండాలి**
**సిపిఎం రెండో విడత రాజకీయ శిక్షణ తరగతుల్లో**
**పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**

**కార్పొరేషన్, ఆగస్టు 31, ప్రభాతవార్త:** మార్క్సిజం ఓ శాస్త్రీయ సిద్ధాంతమని సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. కమ్యూనిస్టులు దృఢంగా ఉండాలని సూచించారు. ఖమ్మం సుందరయ్య భవనంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై.విక్రమ్ అధ్యక్షతన శనివారం ఏర్పాటు చేసిన పార్టీ రెండో విడత రాజకీయ శిక్షణ తరగతుల్లో నున్నా నాగేశ్వరరావు మాట్లాడారు. మానవ సమాజం ఉన్నంతకాలం మార్క్సిజం దాని కారణాలను పరిష్కార మార్గాన్ని చూపాలని పేర్కొన్నారు. కాలంతో పాటు ప్రయాణించేది మార్క్సిస్టులు అని స్పష్టం చేశారు. మార్క్సిజం శాస్త్రి సిద్ధాంతమని, కమ్యూనిస్టులు దృఢంగా ఉండాలన్నారు. కాలానుగుణంగా చోటు చేసుకునే మార్పులను మార్క్సిస్టులు అర్థం చేసుకొని పాలక ప్రభుత్వాల రాజకీయ వ్యూహాలను ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరించాలని తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కారానికి మార్క్సిజం ఓ దిక్సూచిలా పనిచేయాలన్నారు. మతోన్మాదానికి విరుగుడు మార్క్సిజం మాత్రమేనని పేర్కొన్నారు. తొలి శిక్షణ తరగతుల్లో భాగంగా సిపిఎం జిల్లా కమిటి సభ్యులు బండారు రమేష్, గతి తార్కిక భౌతిక వాదంపై బోధించారు. మధ్యాహ్నం పార్టీ సీనియర్ నాయకులు పి.సోమయ్య,కమ్యూనిస్టు ఉద్యమ చరిత్ర ఆవశ్యకతను వివరించారు.

**– శౌర్యయాత్ర కరపత్రం ఆవిష్కరణ –**

శిక్షణ తరగతుల ప్రారంభానికి ముందు ప్రజా నాట్య మండలి తెలంగాణ రాష్ట్ర కమిటి రూపొందించిన శౌర్యయాత్ర కరపత్రాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గం,జిల్లా కమిటి ఆవిష్కరించింది. సెప్టెంబరు ఒకటి నుంచి 17 వరకు వీరులు నడిచిన దారుల్లో నిర్వహించే శౌర్యయాత్రను విజయవంతం చేయాల్సిందిగా నున్నా నాగేశ్వరరావు పిలుపునిచ్చారు.వీర తెలంగాణ సాయుధ పోరాట బాట వీధి వీధిలో మెరిసే నెత్తుటి పూదోటగా కళారూపాలతో ఈ యాత్ర కొనసాగుతుందని తెలిపారు.అదే విధంగా ఈ యాత్రకు సంబంధించిన బ్రోచర్‌ను ఈ రోజు విడదల చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పొన్నం వెంకటేశ్వర్లు, బండి రమేష్, మాదినేని రమేష్, ఎర్ర శ్రీనివాసరావు, ప్రజానాట్యమండలి ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శి లక్ష్మీనారాయణ, సదానందం, బండి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపారి ఐపి దాఖలు

**ఖమ్మం లీగల్, ఆగస్టు 31, ప్రభాతవార్త:** ఖమ్మంనగరం మామిళ్లగూడెంకు చెందిన రావిరాల శివ నాగ ప్రసాద్ రూ.85,70,000/-లకు దివాళా పిటిషన్ దాఖలు చేశాడు. మణికంఠ మెడికల్ అండ్ జనరల్ స్టోర్స్ షాపు నిర్వహించేందుకు అధిక వడ్డీలకు అప్పులు చేశాడు. ఫైనాన్స్ సంస్థలు, ప్రైవేట్ వ్యక్తులు, మనీలోన్ యాప్‌లు, క్రెడిట్ కార్డులు వాడి అధిక మొత్తంలో అప్పులు చేశాడు. వ్యాపారంలో తీవ్రంగా నష్టం రావడంతో రుణదాతల నుంచి ఒత్తిడి తీవ్రం అయింది. దీంతో పందొమ్మిది మంది రుణదాతలను ప్రతివాదులుగా చేరుస్తూ తన న్యాయవాది అద్దంకి మధు ద్వారా సీనియర్ సివిల్ జడ్జి ఖమ్మం కోర్టులో దివాళా పిటిషన్ దాఖలు చేశారు. తనను దివాళాదారుగా ప్రకటించమని పిటిషన్‌లో కోర్టును అభ్యర్థించారు.

## నగరంలో ఫుడ్ లైసెన్స్‌రిజిస్ట్రేషన్ మేళా ప్రారంభం



**కార్పొరేషన్, ఆగస్టు 31,ప్రభాతవార్త:** ఖమ్మం నగర పాలక సంస్థ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన ఫుడ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ మేళాలో నగర మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజ పాల్గొన్నారు. అనంతరం ఆహార ఉత్పత్తిదారులకు లైసెన్సును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆహార ఉత్పత్తుల తయారీ, విక్రయం, ఆహార ఉత్పత్తుల వ్యాపారాలలో పాల్గొనే ప్రతి ఒక్కరు ఎఫ్ఎస్ఎస్ఏఐ రిజిస్ట్రేషన్ చేసుకొని లైసెన్స్‌ను పొందాలని ఆహార కల్తీ నాణ్యతలేని ఉత్పత్తులను విక్రయాలను అరికట్టడానికి ఆహార ఉత్పత్తుల వ్యాపారదారులు నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మంజిల్లా ఫుడ్ సెఫ్టీ డిజైనేటెడ్ ఆఫీసర్ కిరణ్‌కుమార్, మెప్మా డిఎంసి సుజాత, టిఎంసి సుజాత, డిఈఓలు, సివోలు తదితరులు పాల్గొన్నారు.

## దయాకర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన హరినాధబాబు, భద్రకాళి



**ఖమ్మం రూరల్, ఆగస్టు 31, ప్రభాతవార్త:** ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నూతనంగా నియమితులైన బైరు హరినాధబాబు, డైరెక్టర్ కర్లపూడి భద్రకాళి శనివారం మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇంచార్జి తుంబూరు దయాకర్‌రెడ్డి వారిద్దరిని అభినందించారు. హరినాధబాబుకి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సత్కరించారు.

# ఖమ్మం జిల్లాకు రెడ్ అలర్ట్

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సూచన**
**సహాయక కంట్రోల్ నెంబర్ 9063211298**
**టోల్‌ఫ్రీ నెం.1077**



**ఖమ్మం,ఆగస్టు 31,ప్రభాతవార్త:** భారీవర్షాల దృష్ట్యా వాతావరణ శాఖ జిల్లాకు రెడ్ అలర్ట్ ప్రకటించిందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి టెలి కాన్ఫరెన్స్‌ద్వారా జిల్లా అధికారులతో భారీ వర్ష సూచన నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యలపై, కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో భారీ వర్షాల దృష్ట్యా అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. జిల్లా కేంద్రంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు ప్రజలు సహాయానికి 24/7 ఫోన్ నెం.90633211298, టోల్‌ఫ్రీ నెం.1077కు కాల్ చేయాలని ఫోన్ నెంకు వాట్సాప్ కూడా చేయవచ్చని ఆయన తెలిపారు. జిల్లాలోని చెరువులు,నీటి వనరులపై నిఘా పెట్టాలని అన్నారు.చెరువులు,వాగుల్లోకి ప్రజలు వెళ్లకుండా అధికారులు అప్రమత్తం చేయాలన్నారు. జిల్లాలో ఉన్న చెరువులు, రిజర్వాయర్లు, కాల్వల నీటి నిల్వలు ఎప్పటికప్పుడు పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. చెరువులు లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక నిఘాఉంచాలని ఆయన సూచించారు. జిల్లాలోని చెరువులు, కుంటలు, వాగులు, వంకల వద్ద మత్తడి పొంగిపోర్లే ప్రాంతాలను గుర్తించి 24గంటలు పర్యవేక్షించాలని ఆయన అన్నారు. జిల్లా అధికారులు తహశీల్దార్లు, ఎంపిడివోలు భారీ వర్షాల నేపథ్యంలో హెడ్ క్వార్టర్‌లో ఉండి సమన్వయంతో పనులు చేయాలన్నారు. చెరువులు, వాగుల వద్ద చేపలు పట్టడానికి అనుమతించవద్దని ఆయన అన్నారు. కల్వర్టులు, రోడ్లపై ప్రవాహాలు ఉన్న చోట రహదారిని మూసివేయాలని, ప్రజలు దాటకుండా భద్రతా చర్యలు చేపట్టాలని ఆయన తెలిపారు.నీటి ప్రవాహాల వద్ద వాలంటీర్లను ఉంచాలన్నారు. బ్యారికెట్స్ అవసరం ఉన్న ప్రతి చోట పెట్టాలన్నారు. పబ్లిక్ అడ్రస్ సిస్టం అందుబాటులో ఉంచుకొని ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ఎలాంటి ప్రాణ ఆస్తి,జంతు నష్టం వాటిల్లకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు.శిథిలావస్థలో ఉన్న భవనాల విషయంలో జాగ్రత్తలు చేపట్టాలన్నారు.దామిని యాప్ గురించి అవగాహన కల్పించి పిడుగుల నుండి రక్షణ పొందేలా చైతన్యం తేవాలన్నారు. నీటి ప్రవాహాల వద్ద వాలంటీర్లను ఉంచాలన్నారు.బ్యారికెట్స్ అవసరం ఉన్న ప్రతి చోట పెట్టాలన్నారు.ఈ సమీక్షలో ఖమ్మం నగర పాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్, జెడ్పి సిఇఓ దీక్ష రైనా, జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం.రాజేశ్వరి, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా పంచాయితీ అధికారిణి నాగలక్ష్మి, మున్సిపల్ కమిషనర్లు ఎంపిడివోలు, తహశీల్దార్లు, ఎంపివోలు తదితరులు పాల్గొన్నారు.

## పాగి వెంకన్నకు గద్దర్ అవార్డు



**ఖమ్మం కల్లూరల్, ఆగస్టు 31, ప్రభాతవార్త:** ప్రజా యుద్ధనౌక గద్దర్ అవార్డును ఖమ్మంకి చెందిన ప్రజా గాయకుడు పాగి వెంకన్న అందుకున్నారు. గిద్దె గళం వారి ఆధ్వర్యంలో తొర్రూర్‌లో ఈ అవార్డుల ప్రదానోత్సవం జరిగింది. అనునిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజలను చైతన్య పరుస్తూ ప్రజలతో మమేకమైన గద్దర్ అన్న ఆశయ సాధనలో అడుగులేస్తున్న పాగి వెంకన్నకు గద్దర్ అవార్డు లభించడం పట్ల ఖమ్మం కళాకారులు శనివారం అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ చైర్మన్ ప్రొఫెసర్ ఖాసిం, పృధ్వీరాజ్, దరువు అంజన్న, ప్రముఖ రచయిత బుర్ర సతీష్, నిర్వాహకులు గిద్దె రాంనర్సయ్య, కవులు, కళాకారులు గాయకుల మధ్య ఈ అవార్డు తీసుకున్నారు. 25ఏళ్ల పాటల ప్రస్థానంలో తనకు గద్దర్ అవార్డు లభించడం సంతోషంగా ఉందన్నారు.




## చేంజ్ ఆఫ్ క్వార్టర్స్‌కు కౌన్సిలింగ్

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 31 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జీఎం కార్యాలయం నందు శనివారం మెడికల్ గ్రౌండ్స్ ద్వారా ఛేంజ్ ఆఫ్ క్వార్టర్స్‌కు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఎంసీ, టీ-2 టైప్ క్వార్టర్లకు క్వార్టర్ ఎలాట్‌మెంట్ కమిటీ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించి 8మంది ఉద్యోగులకు క్వార్టర్లను కేటాయించినట్లు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్, డాక్టర్ సురేష్, ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ యూనియన్ల నాయకులు రాంగోపాల్, కృష్ణంరాజు, పర్సనల్ ఆఫీసర్ సింగు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంతోగు, బుగ్గలో హెల్త్‌క్యాంపులు

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 31 :*



మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని ఖమ్మంతోగు, బుగ్గ గ్రామాల్లో హెల్త్‌క్యాంపులు నిర్వహించారు. ఈ హెల్త్‌క్యాంపుల్లో డాక్టర్ శివకుమార్ ప్రజలకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అనంతరం పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సబ్‌యూనిట్ ఆఫీసర్ వీరస్వామి, ఎంటీఎస్ అరుణ్‌బాబు, రాంప్రసాద్, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 5న వ్యకాస ధర్నా

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 31 :*

ఈ నెల 5న వ్యవసాయకార్మికసంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు ఎల్లయ్య తెలిపారు. ఆయన శనివారం మణుగూరు పట్టణంలోని సీపీఐ కార్యాలయం నందు జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అటవీహక్కుల రక్షణ చట్టం ఆర్వోఎఫ్‌ఆర్-2005ను వ్యవసాయ కార్మిక సంఘం(సీపీఐ) పోరాడి సాధించుకుందని ఆయన అన్నారు. పోడుభూములకు పట్టాలు ఇవ్వాలని తదితర సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్రకమిటీ పిలుపు మేరకు ఈ నెల 5న ధర్నా నిర్వహించనున్నామని పెద్దఎత్తున ప్రజలు, వ్యవసాయ కార్మికులు, మహిళలు తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్, సోందె కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.




## పూర్తిస్థాయిలో ఉపాధ్యాయులు హాజరయ్యేలా చూడాలి

**- మణుగూరు ఏరియా డీజీఎం(పర్సనల్)కు బాబూరావు వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 31 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీకాలనీలోని సింగరేణి హైస్కూల్‌లో పూర్తిస్థాయిలో ఉపాధ్యాయులు హాజరయ్యేలా చూడాలని, మెరుగైన విద్యాబోధనకు చర్యలు చేపట్టాలని కోరుతూ మణుగూరుకు చెందిన సామాజిక కార్యకర్త కర్నె బాబూరావు శనివారం ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సమస్యలపై సానుకూలంగా స్పందించిన డీజీఎం(పర్సనల్) సమస్యను పరిష్కరిస్తానని హామీనిచ్చినట్లు బాబూరావు తెలిపారు.

## వృద్ధాశ్రమానికి వితరణ

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 31 :*



మణుగూరు మండల కేంద్రంలోని అమ్మానాన్న వృద్ధాశ్రమానికి భద్రాద్రికొత్తగూడెం జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ సంఘం జిల్లా అధ్యక్షులు ఎన్.శేషుబాబు శనివారం వితరణ అందజేశారు. ప్రతి నెలలో ఒక పూట భోజనసౌకర్యం కల్పిస్తానని, రూ.2116లు ఆర్థిక సహాయంగా వృద్ధాశ్రమ నిర్వాహకులు భూక్యా బాసుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వృద్ధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అత్యుత్తమ ర్యాంకులతో పేరుప్రతిష్టలు తీసుకురావాలి

**- భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 31 :*



విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించి విద్యనేర్పిన అధ్యాపకులకు, కళాశాలకు, తల్లిదండ్రులకు పేరుప్రతిష్టలు తీసుకురావాలని భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్ అన్నారు. ఆయన శనివారం మణుగూరు గిరిజన గురుకుల సంక్షేమ డిగ్రీ కళాశాల(బాలుర)ను సందర్శించి విద్యార్థుల వసతి, భోజనసౌకర్యం, మెనూను పరిశీలించారు. అనంతరం విద్యార్థులు, అధ్యాపకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. విద్యార్థులు డిగ్రీ సెమిస్టర్‌తో పాటు సమకాలిన సమాజంలో జరుగుతున్న అంశాలపట్ల నిరంతరం అవగాహన కలిగి ఉండాలని, సమాజంలో స్త్రీల పట్ల ప్రత్యేక గౌరవం, సోదరసోదరీ భావంతో కలిసిమెలిసి ఉండాలని అన్నారు. చదువుతో పాటు నచ్చిన క్రీడలను ఎంచుకొని జాతీయ, అంతర్జాతీయ క్రీడల్లో పాల్గొని పథకాలు సాధించాలన్నారు. విద్యార్థుల ఆర్యోంపట్ల ప్రిన్సిపాల్, అధ్యాపకులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని రీజనల్ కోఆర్డినేటర్(ఆర్‌సీవో) నాగార్జునరావు అన్నారు. కాలం చెల్లిన సరుకులు వాడవద్దని తాజా కూరగాయలు, మంచి ఆహారం విద్యార్థులకు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ స్వప్న ఆకోజ్, వైస్ ప్రిన్సిపాల్ బి.రవి, ఏవో కృష్ణ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## సభ్యత్వ నమోదును విజయవంతంగా నిర్వహించాలి

**- బీజేపీ మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ ఎం.శ్రీనివాసరెడ్డి**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 31 :*



పినపాక నియోజకవర్గంలో బీజేపీ సభ్యత్వనమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి విజయవంతంగా నిర్వహించాలని ఆపార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ ఎం.శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు పట్టణంలో పినపాక నియోజకవర్గం సభ్యత్వనమోదుపై నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ నెల 1 నుంచి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించాలన్నారు. ప్రతి బూత్‌లో సుమారు 200ల సభ్యత్వాలు నమోదుచేయాలని అన్నారు. సమన్వయంతో సభ్యత్వాన్ని పూర్తిచేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పినపాక నియోజకవర్గ కన్వీనర్ పున్నం భిక్షపతి, జిల్లా కార్యదర్శి, పట్టణ సభ్యత్వ ప్రముఖ్ ముత్యాల వెంకటేశ్వరరావు, బోగె చందర్‌రావు, మధుసూదన్, వీసాల వెంకటేశ్వర్లు, దంతులూరి రామచందర్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన అంగన్‌వాడీ సిడిపిఓలు

*అశ్వాపురం,ఆగస్టు31,ప్రభాతవార్త.*



బూర్గంపాడు ఐసిడిఎస్ సమావేశం శనివారం మొండికుంట ఎస్టీ కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రంలో బూర్గంపాడు సిడిపిఒ ప్రమీల అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా చంద్రుగొండ సిడిపిఒ సలోమి, దమ్మపేట ఎసిడిపిఒ సీతారాములు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు నేటినుండి(సెబర్01)ప్రారంభమయ్యే పోషణ్ మాసం గురించి మాట్లాడారు. సెప్టెంబర్ 01నుండి నెలాఖరువరకు చేపట్టాల్సిన కార్యక్రమాలను వివరించారు. కిశోర బాలికలకు రక్త హీనత గురించి, తల్లీ పిల్లలు తీసుకోవాల్సిన పౌష్టికాహారం గురించి తెలియజేశారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సెక్టారు పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## రైతుల కరెంటు మోటార్లు చోరీ

**-వరుస దొంగతనాలతో బెంబేలెత్తుతున్న రైతన్నలు**

*అశ్వాపురం,ఆగస్టు31,ప్రభాతవార్త.*

మండలంలో జరుగుతున్న కరెంటు మోటార్ల వరుస దొంగతనాలతో రైతన్నలు బెంబేలెత్తుతున్నారు. నెల్లిపాక రెవెన్యూ పరిధిలోని మల్లెలమడుగు మొండికుంట గ్రామాలకు చెందిన రైతుల మోటార్లు నాలుగురోజుల వ్యవధిలో మూడు మోటార్లు దొంగలు అపహరించారు. నాలుగురోజుల క్రితం మల్లెలమడుగు గ్రామ సమీపంలో కూరగాయలు పండించే ఒంటరి మహిళ పడిదం వరలక్ష్మి మోటర్ చోరీకాగా, శుక్రవారం రాత్రి మణుగూరు-కొత్తగూడెం ప్రధాన రహదారి సమీపంలోని తుమ్మలచెరువు అలుగువాగు ప్రక్కన అమర్చుకున్న జంగిలి సోమయ్య, తెడ్డు ఆంజనేయులు మోటార్లు చోరీకి గురయ్యాయి. వాతావరణం అనుకూలంగా లేనప్పటికీ కరెంటు మోటార్లు దొంగిలించబడుతుండటంతో దొంగలు ఎంత చాకచక్యంగా దొంగతనానికి పాల్పడుతున్నారో అవగతమవుతుంది. కరెంటు మోటార్ల చోరీకి పాల్పడిన ప్రదేశాన్ని పరిశీలించిన సీఐ అశోక్‌రెడ్డి ఆశ్చర్యానికి గురయ్యారు. వీలైనంత త్వరగా పోలీసులు కరెంటు మోటార్ల దొంగలను గుర్తించకపోతే సేద్యం చేసే రైతులు నిరాశ చెందనున్నారు. భవిష్యత్తులో సేద్యం చేసేందుకు నిరాకనించనున్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

## -మున్సిపల్ కమిషనర్ వెంకటస్వామి

మరిపెడ,ఆగస్టు31,ప్రభాతవార్త

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మరిపెడ మున్సిపల్ కమిషనర్ వెంకటస్వామి, ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ రవిలు అన్నారు. శనివారం మున్సిపాలిటి కేంద్రంలో ఉన్న టిజిడబ్ల్యూఆర్ఎస్, బాలికల జూనియర్ కళాశాలను మండల రాపిడ్ రెస్పాన్స్ టీం స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ కృష్ణమూర్తి, వైద్యాధికారి రవి, ఎంపిడివో విజయ, కమిషనర్ వెంకటస్వామి, ఎంపివో, వార్డు ఆఫీసర్‌లతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్ పరిసరాలను, మరుగుదొడ్లు, కిచెన్, డైనింగ్‌హాల్, వాటర్‌ప్లాంట్, స్టోర్ రూంను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారి ఆరోగ్య సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారికి



సీజనల్ వ్యాదుల పట్ల అవగాహన కల్పించారు. జ్వరాలు ఉంటే వెంటనే ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో సంప్రదించాలన్నారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలోని అబ్బాయిపాలెం, వీరారం, బాబోజిగూడెం, దేశ్యతండా, సెయింట్ అగస్టిన్ స్కూల్, ప్రభుత్వ బిసి హాస్టల్లో ఆరోగ్య శిభిరాలు ఏర్పాటు చేసి 270మందిని పరిక్షించి మందులు పంపిణీ చేయ డం జరిగింద న్నారు. అనంతరం వారు మాట్లాడుతూ సీజనల్ వ్యాదు లు దరిచేరకుండా ప్రతి ఒక్కరు కాచిచల్లార్చిన నీటిని మాత్రమే త్రాగాలన్నారు. భోజనం చేసే ముందు కాళ్లు,చేతులు శుభ్రం చేసుకోవాలన్నారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపివో సోమ్లనాయక్, డాక్టర్ స్వామి, డాక్టర్ సౌజన్య, సూపర్‌వైజర్ ఆచార్యులు, తరణి, సరళ, శ్రీదేవి, చంద్రకళ, విజయ, శ్రీలత, స్వప్న, కీర్తి, అశ్విని, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న రైతుభరోసా కార్యక్రమం

బయ్యారం,ఆగస్టు31,ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫి కాని రైతులకు రైతుభరోసా ప్రత్యేక యాప్ ద్వారా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సర్వే నిర్వహిస్తుంది. ఈ సందర్భంగా శనివారం జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల, మహబూబాబాద్ డివిజన్ ఏడిఏ శ్రీనివాసరావు, జిల్లా హార్టికల్చర్ ఆఫీసర్ మరియన్నలతో కలసి రైతుభరోసా కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో వారు మాట్లాడుతూ రెండు లక్షలు రుణమాఫి కాని వారు, రేషన్‌కార్డు లేని వారిని రైతుభరోసా యాప్ ద్వారా ప్రత్యేక తనిఖీ నిర్వహిస్తున్నామన్నారు. ఎవో లాగిన్‌లో ఉన్న రైతుల జాబితాలో పేర్లు ఉన్నవారికి ఒకరోజు ముందుగా సమాచారం ఇప్పించి ప్రత్యేక యాప్ ద్వారా ఫోటో దింపడం జరుగుతుందన్నారు. అదేవిధంగా రైతులు ఆయిల్‌ఫామ్ సాగుపై ప్రత్యేక దృష్టి పెట్టి అధిక లాభాలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎవో శ్రీనివాసరావు, వ్యవసాయ అధికారి రాంజీ, ఏఈవోలు తేజస్వి, రచన, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి

## -గార్ల,బయ్యారం సిఐ రవికుమార్

బయ్యారం,ఆగస్టు31,ప్రభాతవార్త

గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రజలు శాంతియుత వాతారణంలో జరుపుకోవాలని గార్ల, బయ్యారం సిఐ రవికుమార్ అన్నారు. శనివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గణేష్ మండప నిర్వహకులు పోలీస్ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. తెలంగాణ పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీస్ ప్రోటోకాల్ వెబ్‌సైట్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తద్వారా పోలీసులు ఆన్‌లైన్‌లో అనుమతులు అందజేస్తారన్నారు. మండపంలో ఉత్సవకమిటీ సభ్యుల వివరాలతో కూడిన ఫ్లెక్సిని ఏర్పాటు చేయాలన్నారు. సుప్రింకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలన్నారు. మండపాల్లో డిజేలు వినియోగించరాదని, అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకుంటే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో బయ్యారం, గార్ల ఎస్సైలు తిరుపతి, జీనత్‌కుమార్‌లు పాల్గొన్నారు.



# ప్రభుత్వ జూనియర్ కళాశాలల నూతన కమిటీ ఎన్నిక

మహబూబాబాద్ రూరల్,ఆగస్టు31,ప్రభాతవార్త



జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాలల నూతన కమిటీని శనివారం స్థానిక బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రిన్సిపల్స్ సంఘం రాష్ట్ర నాయకులు ధర్మేంద్ర, ఎన్నికల అధికారి శ్రీనివాస్‌ల సమక్షంలో ఎన్నుకున్న కమిటీలో మహబూబాబాద్ జిల్లా నూతన అధ్యక్షునిగా పొక్కుల సదానందం, ఉపాధ్యక్షులుగా రాగం పరుశురాములు, ప్రధాన కార్యదర్శిగా బానోత్ వెంకన్న, సంయుక్త కార్యదర్శిగా శ్రీనివాస్‌రెడ్డి, ట్రెజరర్‌గా అజీజ్ బేగ్ మీర్జా, మహిళా కార్యదర్శిగా రాజకుమారిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం సంఘం నూతన అధ్యక్షుడు పొక్కుల సదానందం మాట్లాడుతూ ప్రజాభాగస్వామ్య కళాశాలల అభివృద్ధికి కృషిచేస్తానన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను వినియోగించుకొని విద్యార్థులు అద్భుత ఫలితాలు సాదిస్తున్నారన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ కళాశాలలో చేర్పించి వారి భవిష్యత్తుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియెట్ విద్యాధికారి మధార్, జి.జె.ఎల్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి బాబురావు, వీరస్వామి, జిజేఎల్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు గండమల్ల మధు, ఠాకుర్, శ్రీధర్‌సింగ్, అద్యాపక బృందం పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కల్పించాలి

మహబూబాబాద్ రూరల్,ఆగస్టు31,ప్రభాతవార్త



విద్యార్థులకు మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కల్పించాలని కాకతీయ యూనివర్సిటి ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఈసం నారాయణ తెలిపారు. శనివారం స్థానిక నలంద డిగ్రీ కళాశాలను సందర్శించి కళాశాలలో ఎన్ఎస్ఎస్ నిర్వహించిన కార్యక్రమాలను, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 30లోపు విద్యార్థిని విద్యార్థులకు ర్యాగింగ్, మదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించాలన్నారు. ఎన్ఎస్ఎస్ కార్యక్రమాల ద్వారా ప్రజల్లో శ్రమదానం, పచ్చదనం, ఆరోగ్యం, అక్షరాస్యత తదితర అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థులు ఎన్ఎస్ఎస్ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని దేశంపట్ల అంకితభావంతో సమాజసేవ చేస్తూ ఆదర్శంగా నిలువాలని పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీపాల్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ కె.బి శంకర్, పారామెడికల్ కాలేజి ఇంచార్జ్ కృష్ణారావు, అద్యాపక బృందం పాల్గొన్నారు.

# సిపిఎస్ విమోచన దినాన్ని విజయవంతం చేయాలి

## -మున్సిపల్ సెంట్రల్ ఫోరం జిల్లా అధ్యక్షుడు రమేష్

మహబూబాబాద్,ఆగస్టు31,ప్రభాతవార్త

తెలంగాణ మున్సిపల్ ఉద్యోగుల సెంట్రల్ ఫోరం ఆదేశాల మేరకు నేడు జిల్లాలో తలపెట్టిన సిపిఎస్ విమోచన దినంగా పాటించి నిరసన కార్యక్రమంలో పాల్గొనాలని మున్సిపల్ సెంట్రల్ ఫోరం జిల్లా అధ్యక్షుడు సింగు రమేష్ పిలుపునిచ్చారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఒకటే సర్వీస్ ఒకటే పెన్షన్ విధానంతో ముందుకు వెళ్తున్నామన్నారు. కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాతపెన్షన్ విధానాన్ని కొనసాగించాలని ఆయన కోరారు. ఉదయం 10గంటలకు బైక్‌ర్యాలీ ఉంటుందని తెలిపారు. సిపిఎస్ అంతానికి అందరం కలసికట్టుగా నడుం బిగించాలని కోరారు.

# రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ కార్యదర్శిని కలసిన ఎంపి బలరాంనాయక్

మహబూబాబాద్,ఆగస్టు31,ప్రభాతవార్త



రాష్ట్ర సోసల్ వెల్ఫేర్ కార్యదర్శిని హైద్రాబాద్‌లో శనివారం మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాంనాయక్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ పార్లమెంట్‌లో ఉన్నటువంటి సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో ఉన్న సీట్ల గురించి అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా విద్యార్థుల సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు.

# వడ్డెరలను ఎస్టి జాబితాలో చేర్చాలి

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,ఆగస్టు31,ప్రభాతవార్త

వడ్డెర కులస్తులను ఎస్టి జాబితాలో చేర్చాలని వడ్డెరసంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు గుంజె హన్మంతు కోరారు. శనివారం 72వ సంచార జాతుల విముక్తి దినోత్సవం సందర్భంగా స్థానిక బి.టి.ఆర్ నగర్‌లో జిల్లా అధ్యక్షుడు సంపంగి రామచంద్రు ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 77సంవత్సరాలు గడిచిన దేశంలో కొన్ని వర్గాల ప్రజలకు స్వేచ్ఛలేదన్నారు. శ్రమశక్తిని నమ్ముకొని జీవనం కొనసాగించే వారు అధికంగా ఉన్నారని అందులో వడ్డెర కులస్తులు అగ్రభాగాన ఉన్నారన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందడం లేదని వడ్డెరలను కేవలం ఓటుబ్యాంకుగానే చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వడ్డెర కులస్తులు అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వాలు ఆర్థికంగా, రాజకీయంగా చేయూతనందించాలని కోరారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రత్యేక రిజర్వేషన్ ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో పల్లపు రాందాసు, శ్రీనివాస్, ఎల్లయ్య, వెంకటమల్లు, వెంకన్న, చిరంజీవి, మల్లికంబ, ఐలయ్య, రాజు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# బాలికల వసతిగృహ సంక్షేమ అధికారి కవిత సస్పెన్షన్

జనగామ టౌన్, ఆగస్టు 31 ప్రభాతవార్త :

షెడ్యూల్డ్ కులాల కళాశాల బాలికల వసతిగృహ సంక్షేమ అధికారి టి.కవితను జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా శనివారం సస్పెన్షన్ చేసినట్లు జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధి అధికారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జనగామ పట్టణంలోని ధర్మకంచలోగల షెడ్యూల్డ్ కులాల కళాశాల బాలికల వసతి గృహాన్ని ఈనెల 13వ తేదీన ఏసీబీ అధికారులు తనిఖీలు నిర్వహించి తనిఖీలో సంబంధిత వసతి గృహంలో వంటగది, స్టోర్ రూమ్ బాత్‌రూంలు పరిశుభ్రంగా లేవని, వసతి గృహ సంక్షేమ అధికారి హాస్టల్ రిజిస్టర్లు సరిగా నిర్వహించలేదని, విద్యార్థినులకు అందించాల్సిన కాస్మోటిక్ చార్జీలు చెల్లించలేదని జిల్లా కలెక్టర్‌కు ప్రాథమిక నివేదిక అందించిన నేపథ్యంలో వసతిగృహ అధికారి కవితను జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేసినట్లు పేర్కొన్నారు.

# కలెక్టర్ కస్తూర్బా స్కూల్ ఆకస్మిక తనిఖీ

**వరంగల్, ఆగస్టు 31, ప్రభాతవార్త :**

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శనివారం ఖానాపూర్ మండల్ అశోక్ నగర్‌లోని కస్తూర్బా (కెజివిబి) స్కూల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల అందులో ఉన్న అంగన్వాడీ కేంద్రంతో పాటు ఖానాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అశోక్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసి పిల్లల క్లాస్ రూమ్‌లు, వంట గదిలో ఉన్న, కూరగాయలు, ధాన్యం నిలువ గదిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల మరియు అంగన్వాడి కేంద్రాల్లో విద్యార్థులకు ఇచ్చే ఆహారం నాణ్యత ప్రమాణాలు పరిశీలనకు ఫుడ్ ఇన్స్‌పెక్టర్‌కు శాంపల్స్ పంపించాలని ఖానాపూర్ తహసీల్దార్ కిరణ్ కుమార్‌కు ఆదేశాలు ఇచ్చారు. అశోక్ నగర్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి సెంటర్ తనిఖీలో భాగంగా ఆహారం నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంతో స్కూల్ హెడ్‌మాస్టర్, అంగన్వాడి టీచర్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ షోకాజ్ నోటీసులు జారీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ప్రభుత్వం నిర్ధేశించిన పిల్లల ఆహార నియమాల పట్టిక (మెను) ప్రదర్శించాలని అంగన్వాడి టీచర్‌ను ఆదేశించారు. వర్షాకాలంలో పాఠశాలల ఆవరణలో ఆట స్థలాలులో గుంతలు లేకుండా చూసుకోవాలని, నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తపడవలసిందిగా, స్కూలు యాజమాన్యం పూర్తి బాధ్యత తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పాఠశాలలో కిచెన్ గార్డెన్‌కి సంబంధించిన మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా తగు సూచనలు ఇచ్చారు. ఖానాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శనలో భాగంగా వర్షానికి గదిపై కప్పు కురుస్తుందని గుర్తించి, రానున్న రోజుల్లో ఆస్పత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా, దాని మరమ్మతులకు కావలసిన రిపోర్టును తయారు చేసివ్వాల్సిందిగా డిటిడిఓను ఆదేశించారు.





# మండల విద్యాశాఖ అధికారులకు శిక్షణ



**భూపాలపల్లి, ఆగస్టు 31, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని అన్ని యాజమాన్య పాఠశాలలో అభ్యసిస్తున్న విద్యార్థుల వివరాలు, ఉపాధ్యాయుల వివరాలు, పాఠశాలల్లో మౌలిక సదూపాయాలు అన్నింటిని యుడైస్ ప్లస్ నందు ఏ విధంగా నమోదు చేయాలనే విషయంలో ఒక రోజు శిక్షణ మండల విద్యాశాఖ అధికారులకు ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు కల్పించే సౌకర్యాలను యుడైస్ ప్లస్‌లో నమోదైన వివరాల ప్రకారం నిధులు, మౌలిక సదూపాయాలు కల్పించటం జరుగుతుందన్నారు. కావున లబ్ధి పొందేందుకు తప్పని సరిగా పాఠశాలలకు సంబందించిన వివరాలను సెప్టెంబర్ 30వ తేదిలోగా నమోదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్లానింగ్ కోఆర్డినేటర్ దుప్పటి రాజగోపాల్, అసిస్టెంట్ ప్రోగ్రామర్ హేమలత, టెక్నికల్ పర్సన్ మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

## జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** విషజ్వరాలు విజృంభిస్తున్న తరుణంలో రోగులకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా వైద్యులకు ఆదేశించారు. శనివారం జిల్లాలోని స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం పరిధిలోని ఆస్పత్రులు, వసతిగృహాలు, పాఠశాలల్లో జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌భాషా క్షేత్రస్థాయిలో పర్యటించి పర్యవేక్షించారు. ఈసందర్భంగా సామాజిక ఆరోగ్యకేంద్రాన్ని సందర్శించి ఆస్పత్రిలో వైద్యుల అటెండెన్స్, రిజిష్టర్లను తనిఖీచేశారు. ఔట్‌పేషెంట్, ఇన్‌పేషెంట్‌లకు సంబంధించిన వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రతీ రోజు వైద్యులు, సిబ్బంది రోగులకు అందుబాటులో ఉండాలని, సమయపాలన పాటించాలని, సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలని, డెంగ్యూ, చికున్‌గున్యా, మలేరియా, టైఫాయిడ్ వంటి విషజ్వరాలు ప్రబలుతున్న తరుణంలో రోగులకు మెరుగైన వైద్య అందించాలని ఆదేశించారు. రోగులకు అందించే ఆహారం గురించి ఆరాతీసి నాణ్యమైన, శుచికరమైన భోజనాన్ని అందించాలన్నారు. అలాగే ఆస్పత్రిలో జ్వరంతో బాధపడుతూ చికిత్సకోసం వచ్చిన రోగులతో కలెక్టర్ మాట్లాడారు. ప్రతీ ఒక్కరు వ్యక్తిగతంగా పరిశుభ్రత ఖచ్చితంగా పాటించాలని, స్వచ్ఛమైన కాచిన నీటిని తాగాలని, వేడి ఆహారం తీసుకోవాలని రోగులకు సూచించారు.

### విద్యార్థులు మంచి ఫలితాలు సాధించే దిశగా సన్నద్ధత కావాలి..:

కేజీబీవీ వసతి గృహాన్ని, ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలను, ఎస్సీ వసతి గృహాలను జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌భాషా సందర్శించి పర్యవేక్షించారు. ఈసందర్భంగా వంటశాలలోని బియ్యం, పప్పు, గుడ్లు తదితర వంటసరుకుల నాణ్యతను పరిశీలించి వంటగదిలో పరిసరాల్లో పరిశుభ్రత చర్యలు చేపట్టాలని, పురుగు పట్టిన ఎక్కువ కాలం నిల్వ ఉంచిన ఆహార ఉత్పత్తులను ఉపయోగించకూడదని సిబ్బందిని ఆదేశించారు. అలాగే మరుగుదొడ్లు, మూత్రశాలలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థులకు అందించే ఆహారాన్ని పరిశీలించి శుచి రుచికరమైన మంచి భోజనాన్ని అందించాలన్నారు. అదేవిధంగా 9,10వ తరగతి విద్యార్థులతో మాట్లాడి వారి అభ్యసన సామర్థ్యాలను పరీక్షించారు. 2025 పది ఫలితాల్లో 10జీపీఏ సాధించాలని విద్యార్థులకు సూచించారు. అందుకు తగ్గట్లుగా ఉపాధ్యాయులు చెప్పే బోధన పాఠాలను శ్రద్ధగా విని నేర్చుకోవాలని, మంచి ఫలితాలు సాధించే దిశగా సన్నద్ధత కావాలని సూచించారు. జీవితంలో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని తెలిపారు. అనంతరం మోతె ప్రైవేటు వైద్యశాలలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆస్పత్రిలోని వైద్యులు, సిబ్బందిని డిస్ట్రిక్ట్ రిజిస్ట్రేషన్ యాక్టు ప్రకారం నియమ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని, ప్రతీరోజు అందుబాటులో ఉండే వైద్యుల పేర్లను బోర్డుపై ప్రదర్శించాలని, అలాగే టెస్టుల పేరుతో ఆస్పత్రికి వచ్చే రోగులనుంచి అడ్డగోలుగా డబ్బులు వసూలు చేయరాదని, అలా చేస్తే చట్టపరమైన కఠినచర్యలు తీసుకుంటామని స్పష్టంచేశారు. అదేవిధంగా ప్రజలకు తెలిసే విధంగా ఆస్పత్రిలో అందించే వివిధ వైద్యసేవల వివరాలను, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్, యాక్టు కింద టెస్టుల చార్జీల వివరాలను బోర్డుపై ప్రదర్శించాలని ఆదేశించారు. వైద్యులు ప్రతీరోజు రోగుకలు అందుబాటులో ఉండాలని తెలిపారు. పర్యవేక్షణలో ఆర్డీవో వెంకన్న, ఇన్‌చార్జి డీఎం హెచ్ఓ రవీందర్‌గౌడ్, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో మధుసూదనచారి, సంబంధిత అధికారులు, సిబ్బంది, వైద్యులు, నర్సులు పాల్గొన్నారు.





# వసతులతోనే కేసుల సత్వర పరిష్కారం

## రాష్ట్ర హైకోర్టు జడ్జి సూరేపల్లి నంద



**జనగామ టౌన్, ఆగస్టు 31 ప్రభాతవార్త :**

న్యాయవాదులకు వసతుల కల్పనతోనే కేసులు సత్వరమే పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందని రాష్ట్ర హైకోర్టు జడ్జి సూరేపల్లి నంద అన్నారు. శనివారం హైకోర్టు జడ్జి సూరేపల్లి నంద జిల్లాకు విచ్చేసిన సందర్భంగా కోర్టులో ఏర్పాటు చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా న్యాయమూర్తులు, న్యాయవాదులతో కలిసి కోర్టు ఆవరణలో మొక్కను నాటారు. మహిళా బార్ అసోసియేషన్‌ను ప్రారంభించి సందర్శించి సంతృప్తి వ్యక్తంచేశారు. అనంతరం రక్తదాన శిబిరం ప్రారంభించడమే కాకుండా సందర్శకుల కొరకు ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును కూడా ప్రారంభించి స్వయంగా వైద్యులచే పలు పరీక్షలు చేయించుకున్నారు. అదేవిధంగా కోర్టు ఆవరణలో ఏర్పాటు చేసిన బ్యాడ్మింటన్ కోర్టును ప్రారంభించి బార్ అసోసియేషన్ సభ్యులతో క్రీడలో పాల్గొన్నారు.

మహిళల ఒరకు ఏర్పాటు చేసిన రెస్ట్‌రూమ్‌ను, బార్ అసోసియేషన్‌లో ఏర్పాటు చేసిన లైబ్రరీని ప్రారంభించారు. ఈసందర్భంగా జిల్లా బార్ అసోసియేషన్ హాల్‌లో ఎలగందుల చంద్రరుషి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో జడ్జి సూరేపల్లి నంద మాట్లాడుతూ న్యాయమూర్తులకు, న్యాయవాదులకు మద్య మంచి సత్సంబంధాలు ఉన్నప్పుడే కోర్టులో కక్షిదారులకు సజావుగా న్యాయం జరుగుతుందన్నారు. జనగామ కోర్టులో పర్యటించి ఒకేసారి పలు అభివృద్ధి పనులలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. న్యాయవాదులు పలు సమస్యలను విన్నవించగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయవాదుల సమస్యలను నెలలోగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. జనగామ బార్ అసోసియేషన్‌లో ఏమైనా సమస్యలు, అవసరాలు ఉంటే తనవంతు సహాయం చేస్తానన్నారు. న్యాయవాదులు కలిసికట్టుగా పనిచేసి కక్షిదారులకు త్వరితగతిన న్యాయం చేకూరేలా కృషి చేయాలన్నారు. ఈసందర్భాన్ని పురస్కరించుకుని బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు కలిసి తొలిసారిగా జిల్లాకు విచ్చేసిన హైకోర్టు న్యాయమూర్తి సూరేపల్లి నందను ఘనంగా శాలువాలు, పూలబొకేలతో సన్మానించారు. సమావేశంలో జనగామ జిల్లా ప్రధాన న్యాయమూరినత రవీంద్రశర్మ, సీనియర్ సివిల్ జడ్జి విక్రమ్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సుచరిత, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి సందీప, సీనియర్ అడ్వకేట్ ప్రసాద్‌రావు, జాన్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, శ్రీరాం శ్రీనివాస్, స్టీఫెన్, నాగరాజు శర్మ, పన్నీరు చంద్రశేఖర్, సాదిక్‌అలీ, పసునూరి మురళి, జమాల్‌షరీఫ్, సిద్దులు, లక్ష్మణస్వామి, మహేందర్, మహిళా న్యాయవాదులు ఎం.రేణుక, శ్రీదేవి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు జడ్జి నందకు స్వాగతం పలికిన కలెక్టర్, డీసీపీ

**జనగామ టౌన్, ఆగస్టు 31 ప్రభాతవార్త :**

హైకోర్టు జడ్జి సూరేపల్లి నంద జనగామ జిల్లాకు విచ్చేసి కోర్టులో ఏర్పాటు చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈసందర్భంగా ముందుగా జనగామ జిల్లాకేంద్రంలోని రోడ్లు భవనాల అతిథి గృహంలో హైకోర్టు జడ్జి సూరేపల్లి నందకు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా, డీసీపీ రాజమహేంద్రనాయక్‌లు కలిసి పుష్పగుచ్చం అందచేసి స్వాగతం పలికారు. అనంతరం హైకోర్టు జడ్జి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.



# దుగ్గొండిలో గంజాయి పట్టివేత

**దుగ్గొండి, ఆగస్టు 31, ప్రభాతవార్త**

అక్రమంగా రవాణా చేస్తున్న గంజాయిని పట్టుకున్న సంఘటన మండల కేంద్రం దుగ్గొండిలో శనివారం నెలకొంది.

ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం పెట్రోలింగ్ చేస్తున్న క్రమంలో దుగ్గొండి బస్టాండ్‌లో ఇద్దరు వ్యక్తులు అనుమానస్పంగా ఉన్న ఇద్దరి వ్యక్తులను తనిఖీ చేయగా వారి వద్ద అందజా రెండు కిలోల గంజాయి లభ్యమైనట్లు నిందితులు కందిపెల్లి మహేష్, కందిపెల్లి రాకేష్ దుగ్గొండి మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన వారని, వీరు గంజాయిని కర్ణాటక బీఆర్ సిటీ నుంచి తీసుకువచ్చి అట్టి గంజాయిని వరంగల్ రైల్వే స్టేషన్ ఏరియాలో గుర్తు తెలియని గంజాయి తాగు వ్యక్తులకు అధిక ధరకు అమ్ముకొనుటకు వెళ్ళుటకు బస్సు కోసం ఎదురుచూస్తుండగా అట్టి వ్యక్తులను అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# ఆర్యవైశ్యుల అభివృద్ధికి కృషి చేస్తా

**- మిట్టపల్లి కిరణ్‌కుమార్**



**వైరా, ఆగస్ట్31,ప్రభాతవార్త:** వైరా మండల ఆర్యవైశ్య మండల అధ్యక్ష ఎన్నికల్లో అభ్యర్థిగా గెలిపించాలని ఆర్యవైశ్య యువతకు పెద్దలకు మహిళలకు మిట్టపల్లి కిరణ్‌కుమార్ అభ్యర్థించారు. వైరాలో కొప్పురావూ స్టీల్ నందు విలేకరుల సమావేవంలో నూకల ప్రసాదరావు, కొప్పురావూరి శబరినాథ్, యండ్రపూడి శివశంకర్, మిట్టపల్లి నాగేశ్వరరావుతోకలిసి కిరణ్‌కుమార్ మాట్లాడుతూ ఆర్యవైశ్యుల అభివృద్ధి కోసం యువత యువకుల ఉపాధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ పథకాలను అమలుపరిచే విధంగా కృషి చేస్తానని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కార్పొరేషన్ నూతనంగా ఏర్పాటు చేశారని, కార్పొరేషన్ చైర్మన్ ద్వారా నిధులు తీసుకొచ్చి ఆర్యవైశ్యుల అభివీద్ధికి కృషి చేస్తానని తెలిపారు. గతంలో కూడా మండలంలో పట్టణంలో యువతతో కలిసి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని ఎందరో అభాగ్యులను నిరుపేదలను ఆదుకున్నామని ఎన్నికల్లో గెలిపిస్తే మీ ద్వారా సేవ చేసే భాగ్యం నాకు కలుగుతుందని, రాష్ట్రం, జిల్లా సంఘం నాయకులతో కలిసి సూచనలు, సలహాలతో ఆర్యవైశ్యుల అభివృద్ధికి కృషి చేస్తానని వారి సూచనలు, సలహాలు మేరకు నడుచుకుంటానని కిరణ్‌కుమార్ పేర్కొన్నారు. మండలంలోని పేద, మధ్యతరగతి ఆర్యవైశ్య కుటుంబాలను నా శక్తివంచన లేకుండా అందరి సహాయ సహకారాలతో అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. కావున ఆర్యవైశ్య సంఘం నాయకులు ఓటర్ మహాశయులకు అందరికి నేడు జరిగే ఆర్యవైశ్య అధ్యక్షుని ఎన్నికల్లో బ్యాలెట్ నమూనాలో 1వ నెంబర్‌పై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని తెలిపారు. ఈ సమావేశంలో వనమా విశ్వేశ్వరరావు, నూకల శ్రీనివాసరావు, డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూరినత, కొప్పురావూరి వెంకటేశ్వరరావు, సుగ్గల శ్రీనివాసరావు, వజినేపల్లి చక్రవర్తి, కొల్లా రాంబాబు, కటకం శివకృష్ణ, చల్లరమణ, సముద్రాల మురళి, గజ్జల భాస్కర్, తెల్లాకుల సందీప్, దారా కృష్ణ, ఉదయ్ తేజ్, బోనాల సాయి నిఖిల్, వజినేపల్లి రవి, రఘువీర్, దారా కృష్ణ, వేముల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద ఆర్యవైశ్యుల కుటుంబాలకు చేయూతనిస్తా: మిట్టపల్లి రాఘవరావు



**వైరా, ఆగస్ట్31,ప్రభాతవార్త:** వైరా మండల ఆర్యవైశ్య అధ్యక్ష ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సంఘ నాయకులు యువతకు ఆర్యవైశ్య మండల అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్న మిట్టపల్లి రాఘవరావు విజ్ఞప్తి చేశారు. వైరాలో సాయిబాబా మందిరంలో జరిగిన విలేకరుల సమావేశంలొఒ రాఘవరావు మాట్లాడుతూ నిరుపేద ఆర్యవైశ్య కుటుంబాలను ఆదుకుంటానని, నిరుపేద ఆర్యవైశ్యులు చదివించడానికి స్తోమత లేని కుటుంబాల వారికి స్కూల్ ఫీజుల్లో కూడా రాయితీని కల్పిస్తానని ఇళ్ళు లేని నిరుపేద ఆర్యవైశ్య కుటుంబాలకు వైశ్య కార్పొరేషన్ నుంచి ఇళ్ళు మంజూరు చేసి నిధులు ద్వారా కుటుంబాలను ఆదుకుంటానని తెలిపారు. గత 20 సంవత్సరాలుగా ఆర్యవైశ్య సంఘానికి ఎన్నికలే లేవని అందరికి దృష్టికి తీసుకెళ్లి ఎన్నికలు జరిగేలా కృషి చేశానని, యువతకు ఎప్పటికైనా అవకాశాలు ఉన్నాయని, కావున నాకు అవకాశం కల్పించి అధ్యక్ష ఎన్నికల్లో గెలిపించాలని పిలుపునిచ్చారు. బ్యాలెట్ నమూనాలో రెండో నెంబర్‌పై అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ఓటర్ మహాశయులకు విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో గ్రంధి ప్రవీణ్, తాడికొండ రాము, బండారు కృష్ణారావు, కొణతం రాజారావు, మైలవరపు శ్రీను, వెంపటి రంగారావు, మురిసెట్టి జనార్దన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ కాని రైతుల సర్వే త్వరగా పూర్తి చేయాలి



జిల్లా వ్యవసాయాధికారి పుల్లయ్య



**కొణిజర్ల, ఆగస్టు 31,, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణమాఫీని రూ. 2లక్షల లోపు పూర్తి చేయగా ఆ పైన అప్పు ఉన్న రైతులకు నిరాశ మిగల్చగా, అట్టి అప్పును తిరిగి బ్యాంకులను చెల్లించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయగా వారి అప్పు నిర్ధారణ చేయుట కొరకు ఆయా మండలాల వ్యవసాయాధికారుల ఆధ్వర్యంలో రుణమాపీ కాకుండా మిగిలిపోయిన రైతుల కుటుంబ సర్వే నిర్వహించి వారిని రుణ విముక్తులను చేయుట కొరకు అధికార యంత్రాంగం సన్నద్ధమై సర్వేలో నిమగ్నమవ్వగా ఇట్టి రుణమాపీ కుటుంబ సర్వేను పరిశీలించుటకు జిల్లా వ్యవసాయాధికారి పుల్లయ్య శనివారం కొణిజర్ల మండల పరిధిలో గల పల్లిపాడు రైతు వేధిక నందు కుటుంబ నిర్ధారణ కార్యక్రమాన్ని వైరా ఏడీఏ కరుణశ్రీతో కలిసి పరిశీలించి అధికారులకు, రైతులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రుణమాఫీ కాకుండా మిగిలిపోయిన రైతుల యొక్క కుటుంబ నిర్ధారణ సర్వే ప్రక్రియ పూర్తి అయ్యే వరకు ప్రక్రయి కొనసాగుతుందని, రైతులందరూ మీమీ మండల వ్యవసాయ అధికారులతో సమన్వయం చేసుకొని తప్పనిసరిగా కుటుంబ నిర్ధారణ చేసుకోవాలని, ఇట్టి ప్రక్రియ జిల్లా కొణిజర్ల మండలం మొదటి స్దానం ఉండటం గర్వకారణమని తెలిపి మిగిలిన రైతుల వివరాలు వీలైనంత త్వరగా పూర్తి చేయాలని వ్యవసాయాధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్దానిక కొణిజర్ల మండల వ్యవసాయ అధికారి బాలాజీ, ఏఈవోలు సరితా, అఫ్రీన్, హర్షా, కుమార్ రాజా, రైతులు పాల్గొన్నారు.

## చెరువులో చేప పిల్లలు వదిలిన శోభన్‌బాబు

**కారేపల్లి, ఆగస్టు 31,, ప్రభాతవార్త:**

కారేపల్లి మండల పరిధిలోని వెంట్యాతండా గ్రామ పంచాయితీలో ఉన్న మంచినీటి కుంటలో చేపలు అమ్ముకునేందుకు వేలం పాటలో కైవసం చేసుకున్న మాలోత్ శోభన్‌బాబు శనివారం చెరువులో చేప పల్లిలను వదిలారు. ఈ సందర్భంగా శోభన్‌బాబు మాట్లాడుతూ.... మంచినీటి కుంటలో సుమారు 10వేల చేప పిల్లలను వదలడం జరిగిందన్నారు. చేప పిల్లలకు మేతను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని, హోరాహోరిగా జరిగిన వేలంలో చెరువును దక్కించుకోవడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుగులోతు కిషన్, మాజీ వార్డు సభ్యులు బాలు నాయక్, శోభన్‌బాబు, గ్రామస్తులు డా॥ శివలాల్, జగన్‌నాయక్, రవికుమార్, భాను, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్ ఢీ కొని వ్యక్తి మృతి

**కారేపల్లి, ఆగస్టు 31, ప్రభాతవార్త:** ఇల్లందు, ఖమ్మం రహదారి మార్గంలో కొమ్ముగూడెం స్టేజి వద్ద ఆర్టీసీ బస్ ఢీ కొని వ్యక్తి మృతి చెందిన ఘటన కారేపల్లి మండలం శనివారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ప్రకారం ఎర్రబోడుకు చెందిన పందుల సోమయ్య (54) కుమారుడు వీరబాబు ఆంధ్రప్రదేశ్‌లోని అప్పల నర్సింహారావులో వ్యవసాయం చేస్తున్నారు. కుమారుడు మిర్చితోట వేస్తుండటంతో సోమయ్య అక్కడి పని ముగించుకొని తిరిగి ఖమ్మం నుండి ఆర్టీసీ బస్‌లో వస్తున్నాడు. కొమ్ముగూడెం స్టేజీలో బస్ దిగి ఎర్రబోడు వెళ్ళటానికి రోడ్డు దాటుతున్నాడు. ఈ క్రమంలో ఇల్లందు నుండి ఖమ్మం వెలుతున్న ఆర్టీసీ బస్ ఢీ కొట్టింది. ప్రమాదంతో తలకు తీవ్రగాయాలు కావటంతో అతనిని ఎర్రబోడు మాజీ సర్పంచ్ కుర్సం సత్యనారాయణ ఖమ్మం ఆస్పత్రికి తరలించగా చికిత్స పొదుతూ మృతి చెందాడు. మృతునికి భార్య వీరమ్మ, కుమారుడు వీరబాబు, కుమార్తె వాణిశ్రీ ఉన్నారు. దీనికి సంబంధించి కుటుంబ సభ్యులు కారేపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.




# రూ. 2లక్షలలోపు రుణమాఫీ జరగని రైతు కుటుంబ నిర్ధారణ పరిశీలన



**మండలంలో 1550మంది రైతుల వివరాల సేకరణ**

**కారేపలి, ఆగస్టు 31, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు రుణమాఫీకి సంబంధించి రూ. 2లక్షలలోపు రుణమాఫీ జరగని రైతుల కుటుంబ నిర్ధారణ పరిశీలన శుక్ర,శనివారం కారేపల్లి గ్రామ పంచాయితీ కార్యాలయంలో నిర్వహించారు. మండల వ్యవసాయ అధకిఆరి బట్టు అశోక్, ఏఈవో దివ్య, సిబ్బందిల పర్యవేక్షణలో రైతుల వివరాలను సేకరించారు. కారేపల్లిలో123మంది రైతులకు గాను మధ్యాహ్న సమయం వరకు 109 రైతుల నిర్ధారణ చేశారు. సింగరేణి మండలంలో సుమారు 1550మంది పైగా రైతులకు సంబంధించి కుటుంబ నిర్ధారణ పరిశీలన చేయవలసి ఉంది. దీనికనుగుణంగా మండల వ్యవసాయ శాఖ గ్రామాల వారీగా రైతుల వద్దనుండి కుటుంబ నిర్ధారణ పరిశీలన నిర్వహిస్తున్నారు. రుణమాఫీకి సంబందించి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన యాప్‌లో మండల వ్యవసాయ అధికారులు మాత్రమే లాగిన్ చేయాల్సి ఉండగా క్రాప్లోన్ వీవర్ అప్షన్‌లోకి వెళ్ళి దరఖాస్తుదారు రుణం తీసుకున్న బ్యాంకు పేరు, బ్రాంచి వివరాలు పొందుపర్చగానే సదరు బ్యాంకులో ఉన్న రైతుల వివరాలు వస్తాయి. తదుపరి ధరఖాస్తుదారు ఆధార్ సంఖ్యను నమోదు చేస్తుండగా అనంతరం కుటుంబ సభ్యుల పూర్తి వివరాలను నమోదు చేస్తున్నారు. చివరకు రైతు కుటుంబంతో సెల్ఫీ దిగి యాప్‌లో అప్‌లోడ్ చేస్తున్నారు. మండల వ్యవసాయ అధికారి అశోక్ మాట్లాడుతూ.... ఆయా గ్రామాల్లో నిర్వహించిన పరిశీలనలో అందుబాటులో లేని రైతులు పక్క గ్రామాల్లో జరుగుతున్న సదస్సులకు రావచ్చునని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# రైతు రుణాలపై బ్యాంకర్ల తాత్సర్యం

**- సొసైటీ డైరెక్టర్ కొత్తూరి రామారావు**

**కారేపల్లి, ఆగస్టై 31, ప్రభాతవార్త:** రుణమాఫీ అయిన రైతుకలు తిరిగి రుణాల చెల్లింపులో బ్యాంకర్లు తీవ్ర జాప్యం చేస్తున్నారని కారేపల్లి సొసైటీ డైరెక్టర్ కొత్తూరి రామారావు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం కారేపల్లి ఎస్‌బీఐలో రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రైతు రుణాలను త్వరితగతిన మంజూరు చేసేలా బ్యాంకులు తగు చర్యలు తీసుకోక పోవటంతో జాప్యం జరుగుతుందన్నారు. రైతుల డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని బ్యాంకర్లు సిబ్బందిని ఏర్పాటుకు బ్యాంకు ఉన్నతాఇకారులు శ్రద్ధ పెట్టాలని కోరారు. మండలంలో ప్రతి రెవిన్యూ గ్రామంలో కొందరి రైతుల భూములు పీవోబీ (ప్రొహిబిషన్ ఆర్డర్ బుక్)లో పడటంతో బ్యాంకులు రుణాలు ఇవ్వటం లేదన్నారు. భూములు పీవోబీలో పెట్టటంతో బాదిత రైతులు బ్యాంకులు తహాశీల్దార్ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారన్నారు. దానిని జిల్లా కలెక్టర్ పరిష్కరించి రైతులకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతుల ఏజ్జు దాసు తదితరులు పాల్గొన్నారు.



# ఎడతెరపి లేని వర్షాలతో జనజీవనం అస్తవ్యస్తం



**పెనుబల్లి, ఆగస్టు 31, ప్రభాతవార్త**

గత రెండు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో జనజీవనం అస్తవ్యస్తమైంది. ఇప్పటికే గ్రామాల్లో, పట్టణాల్లో అధిక వర్షాల వలన పారిశుద్ధ్య లోపం వలన ప్రజలు జ్వరాల బారినపడి, మంచాలకు పరిమితమై బాధపడుతుండగా వీటికి తోడు మళ్ళీ భారీ వర్షాలు కురుస్తుండటంతో జ్వరాలు విజృంభిస్తున్నాయి. ప్రైవేట్ వైద్యశాలల్లోనూ, ప్రభుత్వ వైద్యశాలల్లోనూ రోగులు కిటకిటలాడుతున్నారు. జ్వరాల బారిన పడిన వ్యాధిగ్రస్థులతో ప్రతి కుటుంబం లక్షలాది రూపాయలను వైద్యం కోసం ధారపోస్తుండగా మూలిగే నక్కమీద తాటికాయ పడినట్లుగా అధిక వర్షాలతో రైతాంగం పంటలు కూడా దెబ్బతినే ప్రమాదం ఉంది. ఇప్పటికే పత్తి చేలు అధిక వర్షాల వలన అధిక పెట్టుబడులు పెట్టి, పెరుగుదల లేక పెట్టుబడులు కూడా వస్తాయో రావో అని దిగాలు చెందుతున్న రైతాంగానికి అధిక వర్షాలు మరింత నిరాశను మిగిల్చాయి. అదే విధంగా మిరప రైతులు ఇప్పటికే మిరపతోటలు సాగు చేసే విస్తీర్ణంలో సగానికి పైగా విస్తీర్ణంలో సాగు చేశారు. అట్టి మిరప తోటలు కూడా ఈ అధిక వర్షాల వలన పూర్తిగా నష్టపోయే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నర్సరీల నుండి ఎన్నో వ్యయ ప్రయాసాలకోర్చి ఒక్కొక్క మొక్కను నర్సరీల వద్దే రూపాయికు కొనుగోలు చేసి పొలంలో నాటేటప్పటికీ ఒక్కో మొక్క నాటడానికి ఐదు రూపాయల వరకు ఖర్చుయిందని, ఈ అధిక వర్షాలతో పూర్తిగా నష్టపోయామని దిగాలు పడ్డారు. అధిక వర్షాల వలన వరి రైతులు కూడా వరి పొలాల్లో పెరుగుదల లేక ఏ రకంగా అయిన పంట పండించాలనే ఆశతో ఇప్పటికే అధిక పెట్టుబడులను పెట్టడం జరిగింది. ప్రభుత్వ యంత్రాంగం గ్రామాల్లో, పట్టణాల్లో పారిశుద్ధ్యంపై చర్యలు తీసుకుని ప్రభుత్వ వైద్యశాలల్లో మెరుగైన వైద్యం అందించడం, ప్రైవేట్ వైద్యశాలల్లో ఫీజుల వసూళ్ళపై దృష్టి పెట్టి ఆదుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ఆర్టీసీలో మీ సేవలు శభాష్

### అందుకోండి మా అభినందనలు

### ఆర్టీసీ ఉద్యోగుల ఉద్యోగ విరమణ అభినందన సభలో

### ఖమ్మం డిపోమేనేజర్ దినేష్‌కుమార్

**కార్పొరేషన్, ఆగస్టు 31,ప్రభాతవార్త:**

ప్రజా రవాణా సంస్థ ఆర్టీసీలో సుదీర్ఘకాలం వివిధ హోదాలలో పనిచేసి ఆరోగ్యంగా సంస్థ నుండి ఉద్యోగ విరమణ పొందుతున్న ఆర్టీసీ ఉద్యోగుల సేవలను శభాష్ మీ సేవలు అందుకోండి అభినందనలు అంటూ



ఖమ్మం డిపో మేనేజర్ ఉద్యోగులను అభినందించారు. శనివారం సాయంత్రం ఖమ్మం నూతన బస్ స్టేషన్ ప్రాంగణంలోని సమావేశ మందిరంలో డిఎ మేనేజర్ పి.దినేష్ కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన అభినందన సభలో ఉద్యోగ విరమణ చేస్తున్న ఉద్యోగులను పూలదండలు, పుష్పగుచ్ఛాలు,జ్ఞాపికలు, బహుమతులతో ఘనంగా సన్మానించారు. ముందుగా సంస్థ యాజమాన్యం తరపున సన్మాన పత్రం, బహుమతిని ఇచ్చి శాలువాతో డిపో మేనేజర్ దినేష్‌కుమార్, ఆఫీస్ సూపరింటెండెంట్ జయరాజు, అసిస్టెంట్ మేనేజర్ రామయ్యలు ఘనంగా సన్మానించారు. సన్మానం పొందిన వారిలో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఆకుతోట శ్రీనివాసరావు, రాజ్యలక్ష్మి, కంట్రోలర్ చిరుమనేని రామయ్య, వెంకటరత్నమ్మ, కండక్టర్లు వినుకొండ రామయ్య, రజని పగడికత్తుల నాగేశ్వరరావు, కమల పొనుగోటి సీతారామారావు, లక్ష్మి దంపతులు ఉన్నారు. తమను ఘనంగా సన్మానించిన



ఆర్టీసీ అధికారులకు ఉద్యోగ కార్మిక సంఘాల నాయకులకు బందు మిత్రులకు సన్మాన గ్రహీతలు కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగ విరమణ చేస్తున్న ఉద్యోగులకు కుటుంబ సభ్యులు సహకరించి వారికి ఏ విధమైన లోటు రాకుండా చూడాలని డిపో మేనేజర్ కుటుంబసభ్యులకు సూచించారు. వాస్తవంగా ఆర్టీసీలో పనిచేస్తున్న ఉద్యోగుల పిల్లలు ఉన్నత విద్యల్లోనూ ఉద్యోగాల్లోనూ, వృత్తుల్లోనూ రాణిస్తున్నారని తమ తల్లిదండ్రుల కష్టాన్ని పనితనాన్ని చూసి పిల్లలు రాణించటం హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు. రిటైర్మెంట్ తర్వాత తమ విశ్రాంత జీవితాన్ని ప్లాన్ చేసుకోవాలని ఆర్థిక విషయాలను ఆరోగ్యాలను జాగ్రత్తగా చూసుకోవాలని డిపో మేనేజర్ సూచించారు. ప్రణాళిక బద్ధమైన జీవనం ద్వారా సంపూర్ణ జీవితాన్ని కొనసాగించాలని ఆయన పేర్కొన్నారు. ప్రజా రవాణా సంస్థలో సుదీర్ఘకాలం ఉద్యోగ బాధ్యతలు ఆదర్శవంతంగా ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించి ఉద్యోగ విరమణ చేస్తున్న ఉద్యోగులను తోటి ఉద్యోగులు బంధు మిత్రులు, కుటుంబ సభ్యులకు శాలువాలు, పూలదండలు, జ్ఞాపికలతో ఘనంగా ఆత్మీయంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ పి.దినేష్‌కుమార్, అసిస్టెంట్ మేనేజర్ రామిశెట్టి రామయ్య, ఆఫీసు సూపరింటెండెంట్ జయరాజు, ఉద్యోగ, కార్మిక సంఘాల నాయకులు గడ్డం లింగమూర్తి, ఎర్రంశెట్టి వెంకటేశ్వర్లు, దమ్మాలపాటి శ్రీనివాసరావు, అప్పన పురుషోత్తమ రావు, తోటకూర శ్రీనివాసరావు, కొమ్ము వినోదరావు, గుండు మాధవరావు, చావా రమేష్, గుగ్గిళ్ల రోశయ్య, హెచ్చు బసవయ్య, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు తోకలబాబు, సామినేని శ్యామ్, సుందర్‌రావు, కందుల వెంకటేశ్వర్లు, జంగం వెంకటేశ్వర్లు, తిప్పారెడ్డి ఉపేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# రుణమాఫీ పొందని రైతులు వివరాల నమోదును వినియోగించుకోండి...

### ఖమ్మం ఏడిఏ కొంగర వెంకటేశ్వర్లు

**కామేపల్లి, ఆగస్టు 31 ప్రభాతవార్త:**



రేషన్ కార్డు లేక రుణమాఫీ పొందని రైతులు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన వివరాల నమోదును సద్వినియోగం చేసుకోవాలని ఖమ్మం ఏడీఏ కొంగర వెంకటేశ్వర్లు కోరారు.కామేపల్లి మండలం ముచ్చర్ల రైతు వేదికలో నిర్వహిస్తున్న వివరాల నమోదును శనివారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఏడిఏ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... రైతుల కుటుంబ నిర్ధారణ సర్వే కార్యక్రమాన్ని ఆయా గ్రామాల్లో షెడ్యూల్డ్ ప్రకారం నిర్వహిస్తున్నామని, రైతులు వారి కటుంబ సభ్యుల ఆధార్ జిరాక్స్‌లతో వివరాలను ఏఈవోలకు అందజేయాలన్నారు.రుణమాఫీ కానీ ప్రతీ రైతు కుటుంబ నిర్ధారణ కొసం సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.ఇంకా ఎవరికైనా సందేహాలు ఉంటే ఏవో, ఏఈవోలను సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏవో భూక్యా తారాదేవి, ఏఈవో పి.వేదిత, రైతులు ఎల్లమద్ది అప్పారావు, పాటి వెంకటేశ్వర్లు, పుచ్చకాయల వెంకటేశ్వర్లు, సతకోటి సత్యనారాయణ, ధనియాకుల హన్మంతరావు, తీర్దాల చిదంబరరావు, చల్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# తల్లాడలో 78 మి.మీటర్ల వర్షపాతం

**తల్లాడ, ఆగస్టు 31, ప్రభాతవార్త**

తల్లాడ మండలంలో శుక్రవారం రాత్రి నుండి శనివారం వరకు ఎడతెరపి లేకుండా కురిసిన వర్షానికి 78 మి.మీటర్ల వర్షపాతం నమోదైంది. అకాల వర్షాలతో చెరువుల్లో నీరు పుష్కలంగా చేరగా నిండుకుండలను తలపిస్తున్నాయి. కనకగిరి గుట్టల నుండి కురిసిన వర్షపు నీరు ఉధృతంగా రావడంతో బిల్లుపాడు వాగు ఉధృతంగా ప్రవహిస్తుంది.

# మాతాశిశు ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

### మెరుగైన వైద్య సేవలతో ప్రజల్లో నమ్మకం పెంచాలి

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్

**ఖమ్మం, ఆగస్టు 31, ప్రభాతవార్త:**

మెరుగైన వైద్య సేవలతో ప్రజల్లో నమ్మకం పెంపొందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ తెలిపారు. శనివారం కలెక్టర్, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుత్రిలోని మాతాశిశు ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ చేశారు. క్యాజువాలిటీ, ఫార్మసీ, వార్డులు పరిశీలించారు. గర్భిణీలు క్యాజువల్ వైద్య పరీక్షలకు వచ్చిన గర్బవతులు,రోగుల సహాయకులతో ఆసుపత్రిలో అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. డెలవరీ రిజిస్ట్రర్లను తనిఖీ చేశారు. ఇడిడిల వివరాలు అడిగి, రెగ్యులర్ పర్యవేక్షణ చేస్తున్నది లేనిది అడిగి తెలుసుకున్నారు. ల్యాబరేటరీ పరీక్షల గురించి అడిగి తెలుసుకున్నారు. డెలవరీలు పెంచాలని, గర్భిణులకు రెగ్యులర్ చెకప్ అయ్యేలా చూడాలని తెలిపారు. స్కానింగ్ కేంద్రాలను పరిశీలించి ఎంతమంది టెక్నిషియన్లు ఉన్నది, ఎన్ని పరీక్షలు చేపడుతున్నది అడిగి తెలుసుకున్నారు. మామోగ్రఫీ చేపడుతున్నది ఎన్ని కేసులు చేసింది అడిగి తెలుసుకున్నారు. పరీక్షల రిజిస్ట్రర్ కలెక్టర్ తనిఖీ చేశారు. సీజనల్ వ్యాదుల దృష్ట్యా, అప్రమత్తంగా ఉండాలని వైద్య అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. రోజుకు సరాసరి పేషంట్ల వివరాలు ఏఏ వైద్య సేవలే అందిస్తున్నది అడిగి తెలుసుకున్నారు. ఎన్ని రకాల వైద్య పరీక్షలు, స్కానింగ్‌లు ఉన్నవి అడిగి తెలుసుకున్నారు. రోజుకు ఎన్ని ప్రసవాలు చేస్తున్నది, ఇడిడి రిజిస్ట్రర్ నిర్వహణ గురించి ఆరా తీశారు. సాధారణ ప్రసవాల గురించి అవగాహన కల్పించాలని, గర్భిణులకు ముందస్తుగా సాధారణ ప్రసవాలకు చేపట్టాల్సిన చర్యలపై చైతన్యం తేవాలన్నారు. వైద్యాదికారులు, రోగులు, రోగుల సహాయకులతో ఆసుపత్రి సేవల గురించి వివరించి వారికి విశ్వాసం పెంచాలన్నారు. ఆసుపత్రిలో సమస్యలు, కావాల్సిన సౌకర్యాలకు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. ఆసుపత్రిలో వైద్యులు అందుబాటులో ఉంటూ వచ్చే వారితో ప్రేమ పూర్వకంగా మెలగాలని, వారికి మెరుగైన సేవలు అందించాలని అన్నారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. జిల్లా ప్రధాన ఆసుపత్రిలో జ్వరాలతో బాధపడేవారికి ఒక ప్రత్యేక వార్డు ఏర్పాటు చేసి, చికిత్స అందించాలన్నారు. వార్డులో 24గంటలు వైద్యాదికారి అందుబాటులో ఉండి ప్రత్యేక శ్రద్ధ తీసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. గర్భిణి స్త్రీలు సాధారణంగా వైద్య పరీక్షలకు వచ్చిన వారికి ఒత్తిడిని జయించే శక్తి కల్పించేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మేటిషన్ రూమ్‌ను కలెక్టర్ సందర్శించారు. గర్భిణీలకు ఏనిమిదిసార్లు ప్రక్రియ విధానంను డాక్టర్లు ఈ సందర్భంగా కలెక్టర్‌కు వివరించారు.కలెక్టర్ కాన్పులవార్డు, ఐసియు, ఇన్‌బోర్న్ యూనిట్, నవజాత శిశు సంరక్షణ కేంద్రం, అమృతం తల్లిపాల కేంద్రం, తల్లిపాలను సేకరించి, నీల్వ ఉంచే కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. టాయిలెట్ల మరమ్మత్తులకు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. కలెక్టర్ పర్యటన సంద్భంగా శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ట, డిప్యూటీ సూపరింటెండెంట్ డా.కిరణ్‌కుమార్, ఆర్‌ఎంఓ డా.రాంబాబు, వైద్యాదికారులు తదితరులు ఉన్నారు.



# క్యాన్సర్ వ్యాధి పట్ల ప్రజలకు మరింతగా అవగాహన కల్పించాలి

**-రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు వెల్లడి**

*నేలకొండపల్లి, ఆగస్టు 31 ప్రభాతవార్త:*

గ్రామీణ ప్రాంత ప్రజలకు క్యాన్సర్ వ్యాధి పట్ల మరింతగా అవగాహన కల్పించాలని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు వెల్లడించారు. క్యాన్సర్ వ్యాధి వలన ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన చెప్పారు. హైదరాబాద్ కాకతీయ కమ్యూనిటీ ఫౌండేషన్, జిల్లా ఎన్నారై పేరెంట్స్ అసోసియేషన్, నూతక్కి గంగాధరరావు నెలనెలా వైద్య శిభిరం, భక్తరామదాసు సర్వీస్ సొసైటీ




సంయుక్త ఆధ్వర్యంలో శనివారం నేలకొండపల్లి లోని సిపిఎం పార్టీ కార్యాలయం నందు బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ హస్పిటల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ వారు ఏర్పాటు చేసిన ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిభిరం విజయవంతమైంది. తొలుత ఈ శిభిరంను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో క్యాన్సర్ మహమ్మారి విస్తరిస్తోందని ఆయన చెప్పారు. దీని వలన చాలా మంది మృత్యువాత పడుతున్నారని ఆయన చెప్పారు. ఇటువంటి పరిస్థితులలో బసవ తారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ హస్పిటల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ వారు గ్రామీణ ప్రాంతాలలో క్యాన్సర్ నిర్ధారణ శిభిరాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆయన చెప్పారు. ఈ శిభిరంలో క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ అయిన రోగులకు హైదరాబాద్ లోని బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రికి పంపించి ఆరోగ్యశ్రీ పథకం క్రింద ఉచితంగా చికిత్సలు అందచేయడం మంచి పరిణామమని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కాకతీయ కమ్యూనిటీ ఫౌండేషన్ చైర్మన్ గూడూరు సత్యనారాయణ, తూబాటి శివశంకర్, చావా వినయ్, బసవ తారకం వైద్య సిబ్బంది డాక్టర్ శ్రావణ్‌కుమార్, డాక్టర్ సులోచ నారాణి, డాక్టర్ రవిశంకర్, డాక్టర్ శాంతి, డాక్టర్ నూతక్కి రామకోటేశ్వరరావు, డాక్టర్ అహ్మద్‌బాబా, క్యాంప్ కోఆర్డినేటర్ పాపినేని ఆదిత్య, ఎన్నారై పేరెంట్స్ అసోసియేషన్ ప్రతినిధులు వెనిగళ్ళ శ్రీనివాస్, సామినేని నాగేశ్వరరావు, పెద్దినేని రాధాకృష్ణ, జాన్సీ, ప్రమీల, ఆళ్ళ నాగేశ్వరరావు, క్యాంప్ నిర్వాహకులు రాయల వెంకటేశ్వర్లు, కే.వెంకటరెడ్డి, ఏటుకూరి రామారావు, సిరికొండ ఉమామహేశ్వరి, గుడవర్తి నాగేశ్వరరావు, మార్తి కొండలరావు, కట్టెకోల వెంకటేశ్వర్లు, జమాల్‌పాషా, అబ్దుల్‌నబీ, పొన్నగాని శ్రీనివాసరావు, తెల్లగొర్ల చినలింగస్వామి, కోటి హనుమంతరావు, గెల్లా జగన్‌మోహన్‌రావు, మంకెనపల్లి నరి సింహారావు, కోదండరామారావు, వల్లంచెట్ల భాస్కరరావు, సామాల మల్లిఖార్జునరావు, గ్రామీణ వైద్యులు బండారుపల్లి నాగేశ్వరరావు, బండి పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన రాయల

*నేలకొండపల్లి, ఆగస్టు 31 ప్రభాతవార్త:*

నేలకొండపల్లి గ్రామం నందు శనివారం పలు కుటుంబాలను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పరామర్శించారు. ఇటీవల మృతి చెందిన గ్రామ కాంగ్రెస్ నాయకురాలు బాబులక్ష్మీ ఇంటికి ఆయన వెళ్ళి మృతురాలు కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతురాలు బాబులక్ష్మీ చిత్రపటం వద్ద ఆయన పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే, ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న గౌడ సంఘం నాయకుడు కాసాని సతీష్, అనారోగ్యంతో బాధపడుతున్న తొట సైదులును ఆయన పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు బొడ్డు బొందయ్య, మామిడి వెంకన్న, రాయపూడి నవీన్, లక్కం ఏడుకొండలు, బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల సత్యనారాయణ, కడియాల శ్రీనివాసరావు, రామారావు, బోయిన వేణు, దోసపాటి చంద్రశేఖర్, గుడిబోయిన వెంకటేశ్వర్లు, రామకృష్ణ, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్‌గా వెన్నపూసల సీతారాములు నియామకం

*నేలకొండపల్లి, ఆగస్టు 31 ప్రభాతవార్త:*

నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్‌గా కొత్తకొత్తూరు గ్రామంకు చెందిన కాంగ్రేస్ సీనియర్ నాయకుడు వెన్నపూసల సీతారాములు నియామకమైనారు. ఈ మేరకు ఇక్కడి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్‌చైర్మన్, ఇతర



పాలకవర్గ సభ్యులను నామినేట్ చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటిస్తూ నియామకం ఉత్తర్వులు జారీ చేసింది. ఇక్కడి వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్‌చైర్మన్‌గా కొండపర్తి సురేష్ (చేగొమ్మ) , పాలకవర్గ సభ్యులుగా మీసా నాగేశ్వరరావు (బోదులబండ), సూరేపల్లి రవి (చెరువుమాధారం), చిట్టూరి అచ్చయ్య (కొంగర), భూక్య సీత్యానాయక్ (మంగాపురంతండా), మొక్క ఉపేందర్ (జీళ్ళచెరువు), బాణోత్ బొంగనాయక్ (చంద్యాతండ), కంచర్ల సుధీర్‌రెడ్డి (నాయకన్‌గూడెం), చాట్ల సత్యనారాయణ (గట్టుసింగారం), తిప్పని సరోజిని (పెరికసింగారం), బాణోత్ సైదానాయక్ (కోక్యాతండా), ఒరుగంటి కిరణ్‌కుమార్, బోనగిరి సాయిరాజేష్, రాజేశ్వరపురం పిఏసిఎస్ చైర్మన్ తన్నీరు కృష్ణమూర్తి, జిల్లా మార్కెటింగ్ ఆఫీసర్, కూసుమంచి ఏడిఏ, నేలకొండపల్లి గ్రామ పంచాయతీ స్పెషలాఫీసర్ (ఎంపిడివో) లను నియామకం చేసారు. ఈ నియామకం పట్ల కాంగ్రేస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తమ హర్షం ప్రకటించారు. తనను నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్‌గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం పట్ల వెన్నపూసల సీతారాములు సంతోషం వ్యక్తం చేసారు. తనను నేలకొండపల్లి వ్యవసాయ మారె ్కట్ కమిటి చైర్మన్‌గా నియామకం చేసిన రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# కామేపల్లి లో విజృంభిస్తున్న జ్వరాలు

**అవస్థలు పడుతున్న ప్రజలు**

**ఇంటింటా జ్వర బాధితులే**

**10కి చేరిన డెంగ్యూ కేసులు**

**కిటకిటలాడుతున్న కామేపల్లి పిహెచ్‌సి**

**గ్రామ గ్రామాన వైద్య శిబిరాలు నిర్వహించాలి**

**పల్లెల్లో పారిశుద్ధ్య పనులను వేగవంతంగా చేపట్టాలి**

**దోమల నియంత్రణకు చర్యలు తీసుకోవాలి**

**జ్వరాలు అరికట్టి ఆదుకోవాలి**

**జ్వరాల బాధితులు, మండల వాసులు డిమాండ్**

*కామేపల్లి, ఆగస్టు 31 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలంలో వైరల్ జ్వరాలు విజృంభిస్తున్నాయి.వాతావరణం లో చోటు చేసుకున్న మార్పుల వలన జ్వరాలు రోజురోజుకు పెరుగుతున్నాయి.ఏజెన్సీ మండలమైన కామేపల్లిలో వైరల్ జ్వరాలు విస్తరిస్తూ పంజాను విసురుతున్నాయి.దీంతో జ్వర బాధితులు ఒళ్ళు,కీళ్ల నొప్పులు, నీరసం, తలనొప్పి తదితర లక్షణాలతో అవస్థలు పడుతున్నారు.మండలంలో ఇప్పటికే 10 డెంగ్యూ కేసులు నమోదయ్యాయి.మలేరియా, చికెన్ గున్యా వంటి జ్వరాలు లేనప్పటికీ వైరల్ జ్వరాలు మాత్రం పెరుగుతున్నాయి.జ్వర బాధితులతో కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కిటకిటలాడిపోతుంది.వైద్యశాలలో కేవలం 10 పడకలే ఉండటం చికిత్స పొందేందుకు తరలివస్తున్న వారిసంఖ్య ఎక్కువగా ఉండటంతో బెడ్లు సరిపోవడం లేదు.ఒక దశలో ఒకే బెడ్ పై ఇరువురు బాధితులకు కూడా వైద్య సిబ్బంది చికిత్స నిర్వహించాల్సిన పరిస్థితి ఇక్కడ నెలకొంది. జ్వరాల పెరుగుదలకు వాతావరణంలో చోటు చేసుకున్న మార్పులతో పాటు కురుస్తున్న వర్షాలకు దోమల బెడద నెలకొనడం, పల్లెల్లో పారిశుద్ద్యం లోపించటం కూడా ఒక కారణమేనని బాధితులు వారి కుంబుబీకులు పేర్కొంటున్నారు.జ్వరాలు గణనీయంగా పెరుగుతుండటం ప్రజలు మంచం పడుతుండటంతో వైద్య సేవలను మరీంత వేగవంతంగా అందించాలని, గ్రామ గ్రామాన వైద్య శిబిరాలు నిర్వహించాలని, ప్రజలకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.అదే విధంగా గ్రామాల్లో పారిశుద్ధ్య పనులను యుద్ధ ప్రాతిపదికన నిర్వహించాలని, దోమల బెడద నియంత్రణకు చర్యలు తీసుకోవాలని, జ్వరాలను అరికట్టి తమ నిండు ప్రాణాలను కాపాడాలని జ్వర బాధితులు వారి కుటుంబీకులు, మండల వాసులు ముక్తకంఠంతో కోరుతున్నారు.పల్లె దవాఖాన వైద్యులు సైతం అందుబాటులో ఉండాలని, మెరుగైన వైద్య సేవలు అందించాలని, విధి నిర్వహణలో సమర్థవంతంగా వ్యవహరించాలని కోరుతున్నారు.కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం 24 గంటల వైద్యశాలగా లేకపోవడంతో ప్రజలకు కష్టాలు తప్పడం లేదు.ప్రస్తుతం ఈ వైద్యశాల కేవలం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు మాత్రమే పనిచేస్తుంది.ఈ నేపథ్యంలో ఏజెన్సీ మండలమైన కామేపల్లిలో పిహెచ్సిని 24 గంటల వైద్యశాలగా సత్వరమే ప్రభుత్వం, సంబంధిత ఉన్నతాధికారులు ఏర్పాటు చేయాలని,ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, డిప్యూటేషన్ పై పని చేస్తున్న వారిని వైద్యశాలకు తిరిగి రప్పించాలని వారు కోరుతున్నారు.

డాక్టర్ చందన వివరణ:

వైరల్ జ్వరాల విజృంభన, భాధితులకు అందిస్తున్న వైద్య సేవలు, జ్వరాల నియంత్రణ కొరకు తీసుకుంటున్న చర్యల పై డాక్టర్ నెల్లూరి చందన ను ప్రభాతవార్త వివరణ కోరగామండలంలో వైరల్ జ్వరాలు ఉన్న విషయాని అంగీకరించారు.అవి కూడా ప్రస్తుతం అదుపులో ఉన్నాయని తెలిపారు.మండలంలో గత జనవరి నుండి ఇప్పటి వరకు 10 డెంగ్యూ కేసులు నమోదైనట్లు తెలిఎపారు.ఈ నెలలో మండల పరిధిలోని గ్రామాల్లో 41 వైద్య శిబిరాలు నిర్వహించడం జరిగిందని, స్థానిక పీహెచ్సీలో ఎల్‌టి కల్లూరి ఉమామహేశ్వరావు,వైద్య సిబ్బందితో 839 మంది నుండి రక్త నమూనాలను సేకరించి డెంగ్యూ, చికెన్ గూన్యా నిర్ధారణ కొరకు పంపించగా కేవలం ఈ నెలలో 4 డెంగ్యూ కేసులు నమోదయాయని, టైఫాయిడ్ కూడా ఒకే కేసు నమోదు అయిందని తెలిపారు.మలేరియా కేసులు ఒకటి కూడా నమోదు కాలేదు అన్నారు.పిహెచ్సీలో ప్రతిరోజు 120 నుండి 150 మంది ప్రజలు వైద్య సేవలు పొందుతున్నట్టు తెలిపారు.మండల వ్యాప్తంగా జ్వరాలు అదుపులోనే ఉన్నాయని తెలిపారు.జ్వరాల నియంత్రణకు అన్ని చర్యలను వేగవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రభుత్వ వైద్య సేవలను ప్రజలు జ్వర బాధితులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అందరికీ ఆరోగ్యమే లక్ష్యంగా డాక్టర్లు, వైద్య సిబ్బంది నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు.తమ కృషికి అందరు సహకరించాలని అన్నారు.ప్రజలు ముఖ్యంగా జ్వరం బాధితులు ప్రభుత్వ వైద్య సేవలను వినియోగించుకోవాలని, ప్రైవేట్ వైద్యశాలలను,ఆర్ఎంపిలను ఆశ్రయించి జేబులను కాళీ చేసుకుని నష్టపోవద్దని శనివారం కోరారు.ఈ కార్యక్రమంలో హెచ్ఈవో వెంకటేశ్వర్లు, ల్యాబ్ టెక్నీషియన్ కల్లూరి ఉమామహేశ్వరరావు, స్టాఫ్ నర్స్ పుష్పలత, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.







# చెరువును తలపిస్తున్న పాండవ చెలక కాలనీ రోడ్లు

*నేలకొండపల్లి, ఆగస్టు 31 ప్రభాతవార్త:*

అల్పపీడన వాయుగుండం కారణంగా జోరుగా కురుస్తున్న వర్షాలతో శనివారం చెన్నారం గ్రామం లోని పాండవ చెలక కాలనీ వర్షపు వరదనీటితో జలమయంగా మారి చెరువును తలపిస్తోంది. దీంతో సదరు కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత నాలుగేళ్ళుగా ప్రతి వర్షాకాలంలో కాలనీలో ఇదే పరిస్థితి నెలకొంటుంది. ఈ విషయమై సదరు కాలనీ వాసులు మండల స్థాయి అధికారులకు ఎన్ని సార్లు విన్నవించుకున్నా ఏమాత్రం పట్టించుకోవడం లేదని వారు చెబుతున్నారు. మరింతగా భారీ వర్షం కురిస్తే పాండవ చెలక కాలనీ మునిగిపోయే ప్రమాదం ఉందని వారు ఆంధోళన చెందుతున్నారు.



# నిర్మాణ పనుల్లో నాణ్యత లోపిస్తే సహించను

**- నియోజకవర్గంలో పక్కా రహదారులు, డ్రైనేజీ వ్యవస్థను పటిష్టం చేస్తున్నాం**

**- ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేస్తున్నాం**

**- రూ.1.83 కోట్ల పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కూనంనేని**

*పాల్వంచ, ఆగస్టు 31 - ప్రభాతవార్త:*





సుధీర్ఘకాలంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు అడుగులు వేస్తున్నామని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. శనివారం పట్టణ పరిధిలోని పలు వార్డుల్లో కోటి 83 లక్షల 20 వేల విలువైన సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. నియోజకవర్గ పరిధిలోని గ్రామాలు, బస్తీల్లో పక్కా రహదారులు, డ్రైనేజీ నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. వివిధ పథకాలు, గ్రాంట్ల ద్వారా ఇప్పటికే అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, మరికొన్ని పనులకు సంబంధించి నిధుల మంజూరీ కోసం ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదించినట్లు చెప్పారు. నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, అభివృద్ధి పనులు నాణ్యత లోపిస్తే ఉపేక్షించేది లేదని అన్నారు. అధికార యంత్రాంగం నిత్యం పనులను పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వివేక్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, ఎస్‌కే సాబీర్‌పాషా, ముత్యాల విశ్వనాథం, నూకల రంగారావు, అడుసుమల్లి సాయిబాబా, పూర్ణచందర్‌రావు, బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, సుధాకర్, గుండాల నాగరాజు, అన్నారపు వెంకటేశ్వర్లు, శనిగరపు శ్రీనివాసరావు, ముత్యాల కిరణ్, మన్యం వెంకన్నలు పాల్గొన్నారు.

## రుణమాఫీ కాని రైతులు ధరఖాస్తులు అందించండి

**- వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు**

*పినపాక, ఆగస్టు 31 - ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీలో భాగంగా మండల పరిధిలోని రుణమాఫీ కాని రైతులు వ్యవసాయ శాఖ అధికారులకు ధరఖాస్తులను అందించాలని వెంకటేశ్వర్లు కోరారు. ఈ సందర్భంగా శనివారం ఇ బయ్యారం రైతు వేదికలో రుణమాఫీ కాని రైతుల నుంచి ధరఖాస్తులను స్వీకరించామని అన్నారు. కుటుంబాల ఆధారంగా వర్గీకరణ చేసి కుటుంబం ఫోటో సైతం ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నామని తెలిపారు. పూర్తి వివరాలకు వ్యవసాయ శాఖ కార్యాలయాల్లో అదికారులను సంప్రదించాలని కోరారు. రుణమాఫీకి అన్ని అర్హతలు ఉండి మాఫీ కాని రైతులకు న్యాయం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని అన్నారు. రేషన్ కార్డులు లేకపోవడం వల్ల కుటుంబ నిర్ధారణ కాకపోవడం, ఆధార్ కార్డుల్లో తప్పులుండటం, బ్యాంకు, ఆధార్ వివరాల్లో తేడాలు, పట్టాదారు పాస్ పుస్తకం లేకపోవడం అసలు, వడ్డీ లెక్కల్లో తేడాలు ఉండటంతో చాలా మంది రైతులకు రుణమాఫీ కాలేదని, గుర్తించి స్పెషల్ డ్రైవ్ చేపట్టినట్లు తెలిపారు.

# ఎడతెరిపిలేని వర్షంతో రేమిడిచర్ల కొండ వాగు ఉధృతం

*ఎర్రుపాలెం, ఆగస్టు 31, ప్రభాతవార్త :*





ఎర్రుపాలెం మండలం రేమిడిచర్లలో గత రాత్రి నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షం కారణంగా రేమిడిచర్ల కొండవాగు ఎస్సీ కాలనీవాసుల ఇండ్లను ముంపుకు గురిచేసింది. సమాచారం తెలుసుకున్న మండల తహాశీల్దార్ మన్నె ఉషాశారద రేమిడిచర్ల ఎస్సీ కాలనీ ముంపుకు గురైన ప్రాంతాన్ని పరిశీలించారు. పూర్తిగా వరద పట్టిన సుమారు 30కుటుంబాలను ఎస్సీ కాలనీలో ఉన్న కమ్యూనిటి హాల్‌కు తరలించారు. పాక్షికంగా వరద పట్టిన 50కుటుంబాలను సురక్షిత ప్రాంతాలలో ఉంటూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. విద్యుత్ షాక్‌కు గురి కాకుండా జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో, ఎస్ఐపి సురేష్, ఆర్ఐ రవికుమార్‌లు మాట్లాడుతూ.... నానిపోయి కూలడానికి ఉన్న ఇంట్లో ఉన్న వాళ్ళను పునరావాస కేంద్రానికి తరలించవల్సిందిగా అక్కడ సౌకర్యాలు కల్పించవలసిందిగా అంటే సురక్షిత నీరు, భోజనం, దుప్పట్లు, లైట్, ఫ్యాను, కరెంటు, మెడిసిన్, ఆ సెంటర్‌లలో ఒక ఎంపీడబ్ల్యువోను కేర్ టేకర్‌గా పెట్టడానికి పంచాయితీ కార్యదర్శులు అందరినీ ఆదేశించడం జరుగుతున్నది. గ్రామ పంచాయితీ పరిదజలో ఉన్న ప్రతి డిపార్ట్‌మెంట్ వారు అందుబాటులో ఉండవల్సిందిగా ప్రదేశాలు ఇవ్వడం జరిగింది. రేమిడిచర్ల గ్రామ పంచాయితీలో కమ్యూనిటీ హాల్‌లో పునరావాస కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

## ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

**- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 31 :*



భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావర
ణశాఖ ఇప్పటికే తెలిపిందని పినపాక నియోజకవర్గ ప్రజలందరూ అప్రవ
ఱత్తంగా ఉండాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శనివారం విలేకరులతో మాట్లాడారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు ప్రయాణాలు చేయవద్దన్నారు. లోతట్టు ప్రాంతాల్లో నివాసముండే ప్రజలకు కావాల్సిన ఏర్పాట్లు సంబంధిత అధికారులు పర్యవేక్షించాలన్నారు. ప్రజలకు ఏదైనా ఇబ్బందులు ఉంటే స్థానిక అధికారులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. అధికారులు ఎప్పటికప్పుడు వాతావరణ పరిస్థితని అంచనావేసి ప్రజలను అప్రమత్తం చేయాలని ఆయన తెలిపారు.

# ప్రభుత్వ వైద్యశాలల్లో సమస్యలు పరిష్కరించాలి

*పెనుబల్లి, ఆగస్టు 31, ప్రభాతవార్త*



ప్రభుత్వ వైద్యశాలల్లో సమస్యలు పరిష్కరించాలని ఖమ్మం మెడికల్ సూపరెండెంట్ ఆఫ్ హాస్పటల్ సర్వీసెస్ డాక్టర్ రాజశేఖర్ శనివారం పెనుబల్లి ఆసుపత్రిని సందర్శించిన సందర్భంగా పెనుబల్లి మండల ప్రజా సంఘాల నాయకులు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్యశాల అభివృద్ధి సలహా మండలిని క్రమం తప్పకుండా సమావేశపరచాలని, వైద్య సేవలపై ఆసక్తి ఉన్న సభ్యులను నియమించాలని, వారానికి ఒకటి రెండు రోజులు శస్త్ర చికిత్సలు జరిగేలా ఏర్పాటు చేయాలని, ప్రస్తుతం కల్లూరులో పనిచేస్తున్న వైద్యులు డాక్టర్ రమేష్‌ని వారానికి రెండు సార్లు పెనుబల్లి వైద్యశాలకు డిప్టేష్‌పై పంపాలని, కాన్పులు ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగేలా గర్భిణీలకు భరోసా ఇవ్వాలని, ప్రస్తుతం ఆ సౌకర్యం లేదుని, బ్లడ్ బ్యాంక్, నవజాత శిశువులకు అవసరమయ్యే ఇంక్యుబేటర్ సౌకర్యం కల్పించాలని, దంత, ఎముకలు వైద్యులు ఉన్నప్పటికీ, ఆ విభాగపు శస్త్ర చికిత్స పరికరాలు లేవని, అవి కల్పించాలని, చిన్నపిల్లల వైద్య నిపుణులు కావాలని, రక్త పరీక్షా కేంద్రాన్ని అభివృద్ధి పరచాలని, సిబిపి మెషిన్ ఏర్పాటు చేయాలని, ఈసీజీ మెషిన్ ఏర్పాటు చేయాలని, 108 వాహన సౌకర్యం కల్పించాలని, వైద్యశాల పరిసర ప్రాంతాన్ని శుభ్రం చేయించాలని తదితర సమస్యలతో వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పౌరహక్కుల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కాటినేని శ్రీనివాసరావు, సిపిఎం జిల్లా నాయకులు చలమాల విఠల్‌రావు, సిపిఎం పెనుబల్లి మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు, బిసి సంక్షేమ సంఘం జిల్లా నాయకులు పంతంగి వెంకటేశ్వరరావు, నాయకపోడు సంఘం మండల నాయకులు రాజిని రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాప్య వైద్యశిబిరంలో 87మందికి చికిత్సలు




*ఇల్లెందు, ఆగస్టు 31,పభాతవార్త:*

ఇల్లెందు ప్రభుత్వ హోమియో ఆసుపత్రి ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని సంజీవయ్య నగర్‌లో నిర్వహించిన వృధ్ధాప్య వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. డాక్టర్ పి.జ్యోతి 87మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులను పంపిణి చేశారు. జిల్లా ఆయూష్ ప్రోగ్రామ్ మేనేజర్ డాక్టర్ పి.మహేష్‌గౌడ్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో ఫార్మసిస్ట్ రజిత, రాధిక, విజయ్‌కుమార్, స్వరూప, సింధు, నజీమ తదితరులున్నారు.